http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 21 జూన్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828





# అరెస్ట్ చేద్దామా... వద్దా?

## మధనంలో రేవంత్ సర్కార్

- కేటీఆర్ అరెస్టుకు రంగం సిద్ధమవుతున్నట్లే అన్న ప్రచారం
- ఇప్పటికే రెండు సార్లు విచారణకు హాజరైన కేటీఆర్
- అయితే రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాజకీయ లాభనష్టాలను అంచనా వేసుకునే ఏ పనైనా చేస్తాయన్నది మాత్రం వాస్తవం.
- 'ఫార్ములా ఈ ఆపరేషన్స్' తో కలిసి 4 సంవత్సరాలపాటు హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసును నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎఫ్ఈఓ, గ్రీన్‌కో గ్రూప్‌ల మధ్య త్రైపాక్షిక ఒప్పందం

హైదరాబాద్

ఫార్ములా ఈ రేసు నిర్వహణలో అక్రమాలు జరిగాయని తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ రెండోసారి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించింది. కేటీఆర్ అరెస్టుకు రంగం సిద్ధమవుతున్నట్లే అన్న ప్రచారం తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా సాగుతోంది. అయితే ఇది కాంగ్రెస్ కుట్రలో భాగమని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా బీఆర్ఎస్ పార్టీ చెబుతుంటే; అవినీతిని వెలికి తీసి, పారదర్శక ప్రభుత్వం తమదని, అందులో భాగమే ఈ విచారణలని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. అయితే రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాజకీయ లాభనష్టాలను అంచనా వేసుకునే ఏ పనైనా చేస్తాయన్నది మాత్రం - మిగతా3లో

# సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా!

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- యాసంగిలో సన్నాల కొనుగోలు పూర్తయినా రూ. 1,161 కోట్లు బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గం
- 4.01 లక్షల మంది రైతుల నుంచి 23.22 లక్షల టన్నుల సన్నాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బోనస్ చెల్లించలేదు.



హైదరాబాద్

సన్న వడ్ల బోనస్ కూడా బోగస్ అయింది.. సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. యాసంగిలో సన్నాల కొనుగోలు పూర్తయినా రూ. 1,161 కోట్లు బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. 4.01 లక్షల మంది రైతుల నుంచి 23.22 లక్షల టన్నుల సన్నాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బోనస్ చెల్లించలేదు. రాష్ట్రంలో పొద్దు తిరుగుడు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. సన్ ఫ్లవర్ కొనుగోలు పూర్తయి - మిగతా3లో



# ఆటవిక పాలన నుంచి అభివృద్ధికి బాటలు వేశాం

- ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారు
- రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణం
- ప్రజాసేవ చేయకపోతే ప్రశాంతంగా పడుకోలేను: మోదీ
- ఎన్డీయే హయాంలోనే బిహార్ అభివృద్ధి దిశగా సాగుతోంది
- "బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ.

## ఎవరికోసమో తెలంగాణ హక్కులు

# వదులుకోం

- కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసింది
- సీఎం రేవంత్‌రెడ్డి
- గతంలో ఏపీకి అన్ని హక్కులు రాసిచ్చారు
- తాము ఎవరితో వివాదాలు కోరుకోవడం లేదు
- కేబినెట్ సమావేశంలో చర్చించిన తర్వాత చంద్రబాబును చర్చలకు ఆహ్వానిస్తాం
- నీళ్లు, నిధుల పేరిట మోసపూరిత సెంటిమెంట్‌ని గతంలో బీఆర్ఎస్ నేతలు అడ్డుపెట్టుకున్నారు



ఢిల్లీ

గోదావరి – బనకచర్ల ప్రాజెక్ట్‌పై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాము ఎవరితో వివాదాలు కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. జూన్ 23వ తేదీ తెలంగాణ కేబినెట్ సమావేశం జరుగుతుందని... ఈ భేటీలో చర్చించిన తర్వాత చంద్రబాబును చర్చలకు ఆహ్వానిస్తామని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై తెలంగాణని ఏపీ మొదట ఎందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించడమే తమ అభ్యంతరమని తెలిపారు. ఏపీ విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించుకునేందుకు అధికారులు, మంత్రుల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని - మిగతా3లో



# ఆంగ్లం సిగ్గుచేటు కాదు.. విద్యార్థుల అభివృద్ధికి ఊతం

- ప్రపంచంతో పోటీ పడే ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష నేర్చుకోవాలి
- భాజపా, ఆర్ఎస్ఎస్‌లకు పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని.. సమానత్వాన్ని సాధించడం ఇష్టం లేదు
- కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ

# కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక వచ్చాక స్పందిస్తా



- కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం
- డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తాం
- న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయి
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్

కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆయనకు సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్టు వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే - మిగతా3లో



# ఎయిర్‌స్పేస్ తెరిచిన ఇరాన్

- ఢిల్లీకి రానున్న 1,000 మంది భారతీయ విద్యార్థులు
- శుక్రవారం అర్ధరాత్రి చేరిన తొలివిమానం
- ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతుండటంతో దాదాపు అన్ని అంతర్జాతీయ విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను ఇరాన్ మూసివేత

# ఆటవిక పాలన నుంచి అభివృద్ధికి బాటలు వేశాం



**పాట్నా:** బీహార్‌ను ఆటవిక రాజ్యంలోని నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు.

**పేదలకు మరిన్ని ఇళ్లు**

పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి-పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పీఎంఏవై-యూ) కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్ధిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యోగీ సర్కార్ లిస్ట్ మాములుగా లేదే



**లక్నో :** 2017లో బీజేపీ ఉత్తరప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చింది. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి నుంచి ఉత్తరప్రదేశ్ అంతటా పోలీసు ఎన్‌కౌంటర్లలో గణనీయమైన పెరుగుదల ఉందని ఇటీవలి డేటా వెల్లడిస్తోంది. ఈ ఆపరేషన్లలో అనేక మంది నేరస్థులు హతమయ్యారు. అలాగే వేల సంఖ్యలో పలువురు గాయపడ్డారు. అయితే తాజాగా మొట్ట మొదటిసారి ఉత్తరప్రదేశ్ పోలీసులు గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర నేర నిరోధక కార్యకలాపాలపై సమగ్ర డేటాను విడుదల చేశారు. యాక్టింగ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) రాజీవ్ కృష్ణ విడుదల చేసిన డేటా ప్రకారం.. 2017 నుంచి 2024 మధ్య పోలీసు ఎన్‌కౌంటర్లలో మొత్తం 234 మంది కరడుగట్టిన నేరస్థులు హతమయ్యారు. అదనంగా ఈ ఘర్షణల్లో 9,202 మంది నేరస్థులు గాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నేరాలకు వ్యతిరేకంగా కఠినమైన జీరో-టాలరెన్స్ విధానాన్ని అమలు చేసింది. గత ఎనిమిది సంవత్సరాలలో ఉత్తరప్రదేశ్ అంతటా 14,741 ఎన్‌కౌంటర్ సంఘటనలు జరిగాయి. ఈ ఆపరేషన్లలో 30,293 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు. అయితే ఎన్‌కౌంటర్ ఆపరేషన్స్ సమయంలో పోలీసులు కూడా మరణించారు. విధి నిర్వహణలో నేరస్థులతో పోరాడుతున్నప్పుడు 18 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే 1,700 మంది పోలీసులు గాయపడ్డారు.డేటా ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా చూసుకుంటే మీరట్ జోన్‌లో అత్యధికంగా ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. మొత్తం 4,183 ఆపరేషన్లలో 7,871 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు. 2,839 మంది గాయపడ్డారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో 77 మంది భయంకరమైన నేరస్థులు మరణించారు. అలాగే ఇద్దరు పోలీసులు వీరమరణం పొందగా, 452 మంది గాయపడ్డారు. వారణాసిలో1,041 ఎన్‌కౌంటర్‌లలో 2,009 మంది నేరస్థులను అరెస్టు చేశారు. 605 మంది గాయపడ్డారు, 26 మంది మరణించారు. 96 మంది పోలీసు అధికారులు గాయపడ్డారు. అలాగే ఆగ్రా జోన్‌లో 2,288 ఎన్‌కౌంటర్ సంఘటనలు జరిగాయి. దీని ఫలితంగా 5,496 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు, 715 మంది గాయపడ్డారు. 19 మంది మరణించారు. ఎన్‌కౌంటర్ సమయంలో 56 మంది పోలీసులు కూడా గాయపడ్డారు.

# మేం నీళ్లెందుకు ఇవ్వాలి?
# కెనాల్ ప్లాన్‌ను వ్యతిరేకించిన ఒమర్ అబ్దుల్లా



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్ జలాలను ఉత్తరాది రాష్ట్రాలకు అనుసంధానించే కెనాల్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వ్యతిరేకించారు. మొదట తమ జలాలను తాము వాడుకోవాలని, జమ్మూలో కరవు తరహా పరిస్థితి ఉందని, తామెందుకు పంజాబ్‌కు జలాలు పంపాలని ఆయన ప్రశ్నించారు. సింధు జాలాల వ్యవస్థ నుంచి జమ్మూకశ్మీర్ షేర్‌లోని మిగులు జలాలను పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌కు మళ్లించేందుకు 113 కిలోమీటర్ల కెనాల్ ప్రాజెక్టుకు ప్లాన్ జరుగుతోంది. దీనిపై ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ, సింధు జలాల ఒప్పందం కింద పంజాబ్ ఇప్పటికే జలాలు పొందుతోందని చెప్పారు. 'మాకు అవసరమైతే వాళ్లు నీళ్లిస్తారా?' అని ప్రశ్నించారు. పఠాన్‌కోటలో షాపుర్‌కండి ఆనకట్ట నిర్మాణానికి సంబంధించి 45 ఏళ్లుగా పంజాబ్, జమ్మూకశ్మీర్ ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతోంది. 1979లో రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగినా కేంద్రం మధ్యవర్తిత్వంలో 2018లోనే ఇది కార్యరూపం దాల్చింది. పాత వివాదాన్ని ఒమర్ అబ్దుల్లా ప్రస్తావిస్తూ, సింధు జలాల ఒప్పందం కింద ఇప్పటికే పంజాబ్‌కు నీళ్లందుతున్నాయని, మాకు అవసరమైనప్పుడు వాళ్లు నీళ్లిస్తారా అని ప్రశ్నించారు. తమను చాలా ఏళ్లుగా కంటతడిపెట్టేలా వాళ్లు (పంజాబ్) చేశారని, ఇప్పుడు ముందుగా మేము జలాలు వాడుకుని, ఇతరుల గురించి ఆలోచిస్తామని చెప్పారు. కాగా, సింధు జలాల ఒప్పందం కింద పాకిస్థాన్‌కు ఉద్దేశించిన జలాలను పంజాబ్, రాజస్థాన్, హర్యానాకు మళ్లించాలని కేంద్రం నిర్ణయించినట్టు పలు మీడియాలో ఇటీవల కథనాలు వచ్చాయి. ఈ నిర్ణయాన్ని యుద్ధప్రాతిపదికన అమలు చేసేందుకు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై జలశక్తి మంత్రి ఇప్పటికే దృష్టి సారించారని చెబుతున్నారు. పాకిస్థాన్‌కు వెళ్లే చుక్కనీరు కూడా వృథా కారాదని మంత్రిత్వ శాఖ పట్టుదలగా ఉందని చెబుతున్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై కఠిన చర్యల్లో భాగంగా సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది.

## 'మరో లిబియా' కావద్దనే..!
# ట్రంప్ వెనకడుగుకు కారణం ఇదేనా?



**ఇంటర్నెట్ డెస్క్:** ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో అగ్రరాజ్యం జోక్యం చేసుకోవడంపై చర్చ జరుగుతున్న వేళ.. రెండు వారాల్లోపు అధ్యక్షుడు దీనిపై నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ నుంచి కీలక ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టే విషయంలో డొనాల్డ్ ట్రంప్ (%ణశీఖుశ్రీ‌ు ఎతీబఎజూ%) ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ తాము రంగంలోకి దిగితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని.. ఇరాన్ కూడా మరో లిబియా మాదిరిగా మారవచ్చనే ఆందోళన ట్రంప్ వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఆఫ్రికా దేశమైన లిబియాలో పాలన మార్పునకు మద్దతిచ్చిన అమెరికా గతంలో సైనిక చర్య చేపట్టింది. దీంతో 2011లో గడాఫీ ప్రభుత్వం అంతమైంది. కానీ, అప్పటి నుంచి లిబియా అంతర్యుద్ధంలో కొట్టుమిట్టాడుతోంది. ఈ క్రమంలో ఒకవేళ ఇరాన్ యుద్ధంలోనూ జోక్యం చేసుకొని సుప్రీం లీడర్ ఖమేనీని తప్పిస్తే పరిస్థితులు తీవ్ర గందరగోళంగా మారుతాయని ట్రంప్ ఆలోచిస్తున్నట్లు అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్ మరో లిబియాగా మారొద్దని అధ్యక్షుడు కోరుకుంటున్నారని, అలా జరిగితే దీర్ఘకాలం అనిశ్చితికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు అధ్యక్షుడి సన్నిహిత వర్గాలు చెప్పినట్లు తెలిపాయి. ఇజ్రాయెల్ ఇటీవల దాడులు మొదలుపెట్టకముందే ఇరాన్ పరిస్థితిపై ట్రంప్ చాలా ఆందోళన వ్యక్తం చేశారని సమాచారం. అంతేకాదు.. అఫ్ఘానిస్థాన్, ఇరాక్‌ల ప్రస్తావన తెచ్చిన ఆయన.. అమెరికా సైనిక చర్యతో ఈ రెండు దేశాలు దీర్ఘకాలంగా అస్థిరత్వాన్ని ఎదుర్కొంటున్నట్లు చెప్పినట్లు తెలిసింది. ఒకవేళ ఇరాన్‌పై దాడులు చేసినా.. అణుకేంద్రాలపై గగనతల దాడులు పరిమిత స్థాయిలోనే ఉండవచ్చని ట్రంప్ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ అమెరికా దాడుల్లో ఇరాన్ ప్రభుత్వం కూలిపోతే ట్రంప్ యంత్రాంగాన్ని నిందించవద్దని వైట్‌హౌస్ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. ఖమేనీ పాలనను అంతం చేయడం తమ ఉద్దేశం కాదని, కేవలం అణు స్థావరాలే తమ లక్ష్యమని చెప్పినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే స్పందించిన వైట్‌హౌస్.. శాంతి చర్చల కోసం ద్వారాలు తెరిచే ఉన్నాయని, ఇందు కోసం రెండు వారాల గడువు ఇస్తున్నట్లు ప్రకటన చేసింది. నిర్ణయం తీసుకునే ముందు ట్రంప్ అనేక కోణాల్లో ఆలోచిస్తున్నారని, ప్రపంచ నేతల మాటలతోపాటు అమెరికా ప్రజలు, సలహాదారుల సూచనలను ఆయన పరిగణనలోకి తీసుకుంటున్నారని తెలిపింది.

## ఆంగ్లం సిగ్గుచేటు కాదు..
## విద్యార్థుల అభివృద్ధికి ఊతం



**ఇంటర్నెట్ డెస్క్:** విదేశీ భాషలకు సంబంధించి కేంద్రమంత్రి అమిత్ షా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లిషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆంగ్ల భాష నేర్చుకోవడం సిగ్గుచేటు కాదని.. విద్యార్థుల సాధికారతకు అది చిహ్నమన్నారు. ప్రపంచంతో పోటీ పడే ప్రతి విద్యార్థికి ఆంగ్ల భాష అవసరం ఎంతో ఉందని.. మాతృ భాషతో పాటు ఆంగ్లం తప్పకుండా నేర్పాలని సూచించారు. ఆ భాష విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని, ఉపాధిని కల్పిస్తుందని తెలిపారు. భాజపా, ఆర్ఎస్ఎస్‌లకు పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని.. సమానత్వాన్ని సాధించడం ఇష్టం లేదని రాహుల్ గాంధీ విమర్శించారు. అందుకే వారిని విద్యకు దూరం చేయాలనుకుంటున్నారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరికి మాతృభాష ఎంత ముఖ్యమో.. ఆంగ్ల భాష కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. భారతదేశంలోని ప్రతి భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని.. వాటిని మనం గౌరవించాలన్నారు. అదే సమయంలో ప్రపంచంతో పోటీ పడడానికి వీలుగా ఆంగ్ల విద్యను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

**అంధ విద్యార్థుల గీతాలాపన.. కంటతడి పెట్టిన రాష్ట్రపతి**

ఇటీవల ఓ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. ఈ దేశంలో ఇంగ్లిషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని అన్నారు. మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని పేర్కొన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు.

## ఎయిర్‌స్పేస్ తెరిచిన ఇరాన్



**న్యూఢిల్లీ:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ఉద్ధృతమవుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇండియాకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులు తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు వీలుగా ఇప్పటికే మూసివేసిన ఎయిర్‌స్పేస్‌ను తెరిచింది. దీంతో ఇరాన్ నగరాల్లో చిక్కుకుపోయిన సుమారు 1,000 మంది భారతీయ విద్యార్థులను 'ఆపరేషన్ సింధు' కింద ప్రత్యేక విమానాల్లో న్యూఢిల్లీకి తీసుకువస్తున్నారు. రాబోయే రెండ్రోజుల్లో వీరంతా ఢిల్లీకి చేరుకుంటారు.

**తొలివిమానం**

కాగా, ఇరాన్‌లో ఉంటున్న భారతీయ విద్యార్థులతో వస్తున్న తొలివిమానం శుక్రవారం రాత్రి 11 గంటలకు న్యూఢిల్లీ చేరే అవకాశం ఉంది. రెండో విమానం శనివారం ఉదయం, మూడో విమానం అదేరోజు సాయంత్రం ఇండియాకు చేరుకుంటాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతుండటంతో దాదాపు అన్ని అంతర్జాతీయ విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను ఇరాన్ మూసివేసింది. అయితే ఇండియా కోసం ప్రత్యేకమైన క్యారిడార్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి తరలించేందుకు ఇరాన్ ప్రభుత్వం అంగీకరించింది. ఇరాన్‌లో 4,000 మందికి పైగా భారతీయులు నివసిస్తుండగా, వీరిలో సగం మంది విద్యార్థులు ఉన్నారు. 'ఆపరేషన్ సింధు' కింద భారత ప్రభుత్వం 110 మంది భారతీయ విద్యార్థులను ఇప్పటికే న్యూఢిల్లీకి తీసుకువచ్చింది. వీరంతా ఇరాన్ నుంచి అర్మేనియా చేరుకోవడంతో అక్కడి నుంచి వారిని ప్రత్యేక విమానంలో ఢిల్లీ తీసుకువచ్చారు.

## ఇజ్రాయెల్‌తో యుద్ధం..
## ఇరాన్‌కు చైనా రహస్య సాయం..?



ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం ఎనిమిదో రోజుకు చేరింది. ఇరు దేశాలు పరస్పరం క్షిపణుల వర్షం కురిపిస్తున్నాయి. శుక్రవారం ఉదయం ఇరాన్‌లోని అణు స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు కొనసాగించింది. ప్రతిగా క్లస్టర్ బాంబులతో కూడిన క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి టెహ్రాన్ ఎక్కుపెట్టింది. రెండు దేశాల మధ్య యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఇక ఈ యుద్ధంలో ప్రపంచ దేశాలు ఇజ్రాయెల్‌కు మద్దతు పలుకుతున్న విషయం తెలిసిందే. దీంతో ఇరాన్ ఒంటరైంది. ఈ క్రమంలో ఇరాన్‌కు చైనా సాయం చేస్తున్నట్లు తెలిసింది. ఇజ్రాయెల్‌తో యుద్ధంలో ఇరాన్‌కు చైనా రహస్యంగా ఆయుధాలు పంపుతున్నట్లు సమాచారం. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. మూడు మిస్టరీ కార్గో విమానాలను టెహ్రాన్‌కు పంపినట్లు తెలిసింది. ఈనెల 14 నుంచి మూడు బోయింగ్-747 విమానాలు చైనాలోని వివిధ ప్రాంతాల నుంచి టెహ్రాన్ వైపు వెళ్లినట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. పలు నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరిట గత శుక్రవారం దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజే అంటే శనివారం తొలి బోయింగ్ విమానం ఇరాన్‌వైపు వెళ్లింది. ఆ తర్వాత ఆదివారం రెండో విమానం, సోమవారం మూడో బోయింగ్ విమానం చైనా నుంచి బయల్దేరి వెళ్లాయి. ఈ రకమైన బోయింగ్ 747లను భారీ సైనిక పరికరాలను రవాణా చేయడానికి ఉపయోగిస్తారు. ఈ మూడు విమానాలూ కజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, తుర్క్మెనిస్థాన్ వైపు నుంచి ఇరాన్ సమీపంలోని వెళ్లాయి. ఆ తర్వాత అవి రాడార్ నుంచి కనిపించకుండా పోయాయి. మూడు విమానాల తుది గమ్యస్థానం లక్సెంబర్గ్‌గా ఉన్నప్పటికీ అవి అక్కడికి వెళ్లలేదు. దీంతో అవి ఇరాన్ వైపు వెళ్లి ఉంటాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇజ్రాయెల్‌తో యుద్ధంలో ఇరాన్‌కు చైనా రహస్యంగా కార్గో విమానాల్లో సైనిక పరికరాలు సాయంగా పంపుతోందన్న అనుమానాలు బలపడుతున్నాయి.

# అరెస్ట్ చేద్దామా... వద్దా?

-మొదటిపేజీ తరువాయి

వాస్తవం. లండన్‌కు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్' తో కలిసి 4 సంవత్సరాలపాటు హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసును నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎఫ్ఈఓ, గ్రీన్‌కో గ్రూప్‌ల మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. మొదటి రేసు 2023 ఫిబ్రవరి 11న జరిగింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరి 10న రెండో విడత రేసు జరగాల్సి ఉంది. కానీ 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రెండో రేసును ప్రభుత్వం రద్దు చేసింది. ఒప్పందంలోని షరతులను కాంగ్రెస్ సర్కార్ తప్పుబట్టింది. ఆర్థిక లావాదేవీలలో అవినీతి జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా విదేశీ కంపెనీకి రూ. 55 కోట్లు చెల్లించారని ఈ రేసును రద్దు చేసింది. దీనికి కారణమైన అధికారులను, నాటి మాజీ మంత్రి కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసి విచారణకు పిలిపించిందిమున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా కేటీఆర్ ఈ మొత్తాన్ని హెచ్ఎండీఏ ద్వారా చెల్లింపులు జరపాలని ఆదేశించారని, క్యాబినెట్, ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా ఈ లావాదేవీ జరిగిందన్నది ఆరోపణ. అంతే కాకుండా, ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నప్పుడు, ఎన్నికల సంఘం అనుమతి తీసుకోలేదన్నది మరో ఆరోపణ. సరైన అనుమతులు తీసుకోకపోవడం వల్ల హెచ్ఎండీఏకు రూ. 8.06 కోట్లు అదనపు పన్నుల భారం పడిందని ఏసీబీ తన ఫిర్యాదు పత్రంలో పేర్కొంది. దీనిపై ఇప్పటికే ఏసీబీ రెండు సార్లు మాజీ మంత్రి కేటీఆర్‌ను పిలిపించి విచారణ జరిపింది. అయితే ఈ కేసులో ఏ పార్టీకి ఏం లాభం, ఏం నష్టం జరుగుతుందో చూద్దాం.బీఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగిందని, ఇందులో కేసీఆర్ కుటుంబ సభ్యులు భారీగా లబ్ధిపొందారని కాంగ్రెస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేశారు. తాము అధికారంలోకి వస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులపై విచారణ జరుపుతామని ప్రతీ వేదికపైనా చెప్పారు. అందుకు అనుగుణంగా, ఓ వైపు కాళేశ్వరం ప్రాజెక్టుపైన, విద్యుత్ కొనుగోళ్ల విషయంలో కేసీఆర్ పైన, హరీశ్ రావు పైన; ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో కేటీఆర్ పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోటీసులు జారీ చేసి విచారణ జరిపింది. ఇది ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నామని చెప్పుకోవచ్చు. తాము చెప్పినట్లే పారదర్శకమైన పాలన అందిస్తున్నామని ప్రజలకు చెప్పుకునే అవకాశం కలుగుతుంది. పాలనలో జరిగే లోపాలను ఈ రాజకీయపరమైన కేసుల ద్వారా కప్పి పుచ్చడమే కాకుండా, ఇతర అంశాలపై ప్రజల మనసులు మళ్లించే వెసులుబాటు ఉంటుంది. అంతే కాకుండా, ఓటుకు నోటు కేసు విషయంలో తనను జైల్లో పెట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకారం తీర్చుకున్నట్లవుతుంది. తద్వారా తన రాజకీయ శత్రువులకు స్పష్టమైన సంకేతం పంపే వీలు కలుగుతుంది. దీని ద్వారా ప్రతిపక్ష నేతలను, పార్టీలో తనకు పోటీగా ఉండే నేతలపైన సీఎం రేవంత్ రెడ్డి పైచేయి సాధించే వీలుంటుంది.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, పార్టీలో ట్రబుల్ షూటర్ హరీశ్ రావుపై కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడం, అందులో అవినీతి జరిగిందని రేవంత్ సర్కార్ ఆరోపణలు, మరోవైపు లిక్కర్ కేసులో కవిత జైలుకు వెళ్లి రావడం గులాబీ పార్టీని గుక్కతిప్పుకోలేకుండా చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఫార్ములా ఈ రేస్ కార్ వ్యవహారంలో కేసు నమోదు కావడం పార్టీని తీవ్ర నిరాశలోకి నెడుతోంది. పార్టీలో నెంబర్ టూ నేతపై కేసులు, విచారణ పార్టీ ప్రతిష్ఠను దెబ్బ తీస్తాయి. కేటీఆర్ ప్రతిష్ఠకు మచ్చగా మారవచ్చు. పార్టీ కార్యకర్తలు నైతికంగా దెబ్బతింటారు. ఇలాంటి కేసులు, న్యాయస్థానాల చుట్టూ తిరగడంపై దృష్టి పెట్టాల్సి వస్తుంది. పార్టీ కార్యక్రమాల నిర్వహణ, బలోపేతం చేసే వ్యూహాలకు పదునుపెట్టే సమయం ఉండదు. మానసిక ఒత్తిడికి గురికావాల్సి వస్తుంది. ఇవన్నీ వ్యక్తిగతంగా కేటీఆర్ కు, పార్టీ భవిష్యత్తుకు నష్టం కలిగించే అంశాలు.ఈ కేసుల నుంచి బయటపడితే కేటీఆర్ కు పెద్ద ఎత్తున ప్రజల సానుభూతి లభిస్తుంది. అన్యాయంగా కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం జైలుకు పంపిందన్న ప్రజల సానుభూతి కేటీఆర్ పై వెల్లువెత్తుతుంది. కాంగ్రెస్ రాజకీయ వేధింపులు అని ఆ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేక భావజాలాన్ని రేకెత్తించవచ్చు. "జైలుకెళతా" అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో ఆయన లీడర్‌షిప్‌ను బలోపేతం చేయవచ్చు. ఈ కేసులో తన తప్పు లేదని ఆధారాలు చూపి బయటపడితే ఆ పోరాట పటిమ వల్ల కేటీఆర్ పటిష్టమైన నాయకుడిగా మరింత ఎదిగే అవకాశం ఉంది. ఈ విచారణలను ఎదుర్కోవడం వల్ల బలమైన నాయకుడిగా రూపొందడం జరుగుతుంది.తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ అధికార మార్పిడి చోటు చేసుకున్న తర్వాత జరుగుతున్న రాజకీయాలివి. ఇందులో అవినీతి జరిగిందా లేదా అన్నది పక్కన పెడితే, ప్రతీకార రాజకీయాలకు మాత్రం ఇది మూలంగా చెప్పవచ్చు. ప్రతిపక్షాలను బలహీనపర్చడానికి అధికార పక్షం వాడే ఆయుధంగా రానున్న రోజుల్లో ఈ కేసులు మారవచ్చు. ఒకవేళ బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ఇలాంటి కేసులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ కీలక నేతలు సైతం సిద్ధపడాల్సి వస్తుంది. ఈ వ్యవహారం అంతా తెలంగాణ రాజకీయాలపైన, రాజకీయ నాయకుల భవిష్యత్తుపైన తీవ్ర ప్రభావం చూపే అవకాశం రానున్న రోజుల్లో ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# కేబినెట్ చుట్టూ కాళేశ్వరం



**కరీంనగర్ :** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచినప్పటికీ, దాని నిర్మాణ ప్రక్రియ చుట్టూ రాజకీయ వివాదాలు ఆగడం లేదు. ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందనే ఆరోపణలు రాజకీయ... కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచినప్పటికీ, దాని నిర్మాణ ప్రక్రియ చుట్టూ రాజకీయ వివాదాలు ఆగడం లేదు. ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందనే ఆరోపణలు రాజకీయ వేదికపై తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇస్తూ, ఈ ఆరోపణలను ఖండించారు.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ?స్టేజ్ నీటిపారుదల పథకంగా గుర్తింపు పొందింది. గోదావరి నదిపై నిర్మితమైన ఈ ప్రాజెక్టు, తెలంగాణలో 18.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 టీఎంసీల తాగునీరు, 16 టీఎంసీల పారిశ్రామిక నీటిని అందించడానికి రూపొందించబడింది. 2016లో భూమి పూజతో ప్రారంభమై, 2019లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దీనిని జాతికి అంకితం చేశారు. అయితే, ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.80 వేల నుంచి రూ.1.47 లక్షల కోట్లకు పెరగడం, అలాగే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నిర్మాణ లోపాల ఆరోపణలు వివాదాస్పదమయ్యాయి.

**కేబినెట్ ఆమోదం.. వివాదం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందని ఆరోపించడం రాజకీయ రగడకు కారణమైంది. ఈ వ్యాఖ్యలు, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పారదర్శకత లేకుండా నిర్ణయాలు తీసుకుందనే సందేశాన్ని ఇవ్వడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తాయి. దీనికి సమాధానంగా, ఈటెల రాజేందర్, కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మాణం దేశంలో ఎక్కడా జరగలేదని, అలాంటి ఆరోపణలు నిరాధారమని వాదించారు. ఈటెల, అప్పటి కేబినెట్‌లో ఉన్న ముగ్గురు మంత్రులు (ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నవారు) స్పష్టత ఇవ్వగలరని సవాల్ విసిరారు.ఈటెల రాజేందర్, కేసీఆర్ కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి నిర్ణయం కేబినెట్‌లో చర్చించబడిందని, ఆమోదం పొందిందని గట్టిగా చెప్పారు. ఈ వాదనలు, ప్రాజెక్టు నిర్మాణంలో పారదర్శకత ఉందని, అన్ని చట్టబద్ధమైన ప్రక్రియలు పాటించబడ్డాయని సూచిస్తున్నాయి. అయితే, ఈటెల సవాల్‌లోని "దేశంలో ఎక్కడైనా ఇలాంటి సంఘటన ఉందా?" అనే ప్రశ్న, ఈ ఆరోపణల చుట్టూ రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయనే అభిప్రాయాన్ని బలపరుస్తోంది.రేవంత్ రెడ్డి ఆరోపణలు, బీఆర్ఎస్ ప్రభుత్వంపై అవినీతి, అక్రమ నిర్ణయాల ఆరోపణలను బలపరచడానికి భాగంగా కనిపిస్తాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ విచారణ, నిర్మాణ లోపాలు, అవినీతి ఆరోపణలతో కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ వ్యాఖ్యలు రాజకీయంగా బీఆర్ఎస్‌ను దెబ్బతీయడానికి ఉద్దేశించినవిగా అర్థమవుతోంది. అయితే, కేబినెట్ ఆమోదం లేని నిర్మాణం అనే ఆరోపణకు స్పష్టమైన ఆధారాలు లేని పక్షంలో, ఇది కేవలం రాజకీయ విమర్శగానే మిగిలే అవకాశం ఉంది.ప్రస్తుతం, జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని కమిషన్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, డిజైన్ లోపాలు, ఆర్థిక అంశాలపై విచారణ జరుపుతోంది. ఈ కమిషన్ ఇప్పటికే ఇంజనీర్లు, రిటైర్డ్ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి సాక్ష్యాలు సేకరించింది. కేసీఆర్, హరీశ్ రావు, ఈటెల రాజేందర్ వంటి రాజకీయ నాయకులను కూడా విచారించింది. ఈ విచారణ ఫలితాలు, కేబినెట్ ఆమోదం సహా ప్రాజెక్టు నిర్ణయ ప్రక్రియలోని సత్యాసత్యాలను వెల్లడి చేయవచ్చు.డిజైన్ మార్పులు: ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరంగా రీడిజైన్ చేయడం, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు బ్యారేజీ స్థలం మార్చడం.ఆర్థిక అంశాలు: రూ.1.47 లక్షల కోట్ల వ్యయం, కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లుల చెల్లింపు.నిర్మాణ లోపాలు: మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన బ్లాకులు, ఇసుక కొట్టుకుపోవడం వంటి సమస్యలు.

కాళేశ్వరం వివాదం, తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న శక్తి ప్రదర్శనలో ఒక భాగంగా కనిపిస్తోంది. కాంగ్రెస్, ఈ ప్రాజెక్టును బీఆర్ఎస్ అవినీతికి ప్రతీకగా చిత్రీకరిస్తూ, ప్రజల్లో తమ పాలనా సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది. మరోవైపు, బీఆర్ఎస్, కాళేశ్వరం ప్రాజెక్టును తమ పాలనలో సాధించిన గొప్ప విజయంగా చూపించి, ఈ ఆరోపణలను రాజకీయ కుట్రగా పేర్కొంటోంది. ఈటెల రాజేందర్, బీజేపీ నేతగా ఉంటూ బీఆర్ఎస్‌కు మద్దతుగా మాట్లాడటం, రాజకీయ సమీకరణాల్లో మరో కోణాన్ని జోడిస్తోంది.

# హైదరాబాద్ నగరంలో మరో ఫ్లై ఓవర్.

**హైదరాబాద్ :** హైదరాబాద్ ట్రాఫిక్‌కి గుడ్‌బై చెప్పే రోజులు దగ్గరపడుతున్నాయి. ఒకేసారి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచే ఫ్లైఓవర్‌లు, ర్యాంప్‌లు, అండర్‌పాస్‌లు హైదరాబాద్ నగర రూపాన్ని మార్చేస్తున్నాయి. తాజాగా, కొండాపూర్ నుంచి గచ్చిబౌలి వరకు వెళ్లే మార్గంలో 'శిల్పా లేఅవుట్ ఫేజ్-2 ఫ్లైఓవర్' నిర్మాణం పూర్తి కావచ్చింది. ఈ నెల 28వ తేదీన ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ప్రస్తుత నగర పరిస్థితుల్లో ఇది చాలా మంచి వార్తగా నగరవాసులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులకు ఇది సాఫ్ట్‌వేర్ కారిడార్‌లో బిగ్ రిలీఫ్‌గా మారనుంది. ఈ ఫ్లైఓవర్‌కు మాజీ మంత్రి, ప్రజాకవి, మాస్ నాయకుడిగా గుర్తింపు పొందిన పి. జనార్దన్ రెడ్డి (పీజెఆర్) పేరు పెట్టడం మరో విశేషం. ప్రజల్లో తనదైన ముద్ర వేసిన ఈ నేత పేరు మీదుగా ఓ ప్రధాన మార్గాన్ని అభివృద్ధి చేయడం పీబీఎన్ఆర్ మిత్రులకు గర్వకారణంగా మారింది. పీజెఆర్ ఫ్లైఓవర్ ప్రత్యేకతలు ఇవే ఇది సుమారు 2 కిలోమీటర్ల పొడవునా నిర్మించబడింది. హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అమలు చేస్తున్న వ్యూహాత్మక రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద రూ.172 కోట్ల వ్యయంతో ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి మధ్య ట్రాఫిక్ క్లియర్‌గా సాగేందుకు ఇది కీలకం కానుంది. ఫ్లైఓవర్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడమే కాకుండా, దాని పరిసరాల్లో సుందరీకరణ పనులు, స్ట్రీట్ లైటింగ్, సోషల్ వాల్ ఆర్ట్ వంటి వాటిని కూడా త్వరగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. అలాగే, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా అన్ని పనులను జూన్ 28కి ముందు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మొత్తం ఎన్ని ఫ్లైఓవర్లు ఉన్నాయంటే? ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 35కి పైగా ఫ్లైఓవర్లు ఉన్నాయి. వీటిలో చాలావరకు ూఖీఆఖ కింద నిర్మించబడ్డవే. గత ఏడేళ్లలో హైదరాబాద్ ట్రాఫిక్ స్మార్ట్‌గా మారడానికి జీహెచ్ఎంసీ, ఊఖీఆఅఒలు ఎంతో కీలకంగా పనిచేశాయి. 2024 చివరి నాటికి మరో 8-10 ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు, అండర్‌పాస్‌లు పూర్తి కానున్నాయి. దీని ద్వారా ట్రాఫిక్‌ను మరింత సులభతరం చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. గచ్చిబౌలి మధ్య ప్రయాణ సమయం 20 నిమిషాల నుంచి 5 నిమిషాలకు తగ్గే అవకాశం ఉంది. రోజు ప్రయాణించే లక్షలకు పైగా ఐటీ ఉద్యోగులకు ఊరట లభించనుంది. సమీప ప్రాంతాలైన మాదాపూర్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోకి రాకపోకలు సులభం కానున్నాయి. ట్రాఫిక్ వల్ల వృథా అయ్యే ఇంధనం, సమయాన్ని ఆదా చేస్తుంది. వాహనాల వేగాన్ని తగ్గించకుండా నిరీక్షణ లేకుండా ప్రయాణించేందుకు వీలవుతుంది. ఫ్యూచర్ హైదరాబాద్ ? ఫ్లైఓవర్ హబ్! హైదరాబాద్ ఇప్పుడు మెట్రో, మల్టీలెవల్ జంక్షన్, స్మార్ట్ ఫ్లైఓవర్‌ల నగరంగా పేరుగాంచుతోంది. రాబోయే రోజుల్లో మెట్రో రూట్లతో పాటు, రింగ్ రోడ్డు ప్రాజెక్టులతో పాటు మరిన్ని స్మార్ట్ కనెక్టివిటీలు వచ్చే అవకాశాలున్నాయి. ఫ్లైఓవర్‌లు వేగంగా పూర్తవుతున్న తీరును చూస్తే.. ట్రాఫిక్‌తో వేదన భరించాల్సిన రోజులు ముగిసినట్టే అనిపిస్తుంది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే దిశగా అడుగులు వేస్తోంది జీహెచ్ఎంసీ. పీజెఆర్ ఫ్లైఓవర్ ప్రారంభంతో నగరంలోని ముఖ్య మార్గాల్లో రద్దీ తగ్గుతుంది. ముఖ్యంగా ఐటీ హబ్ పరిధిలో ఇది కీలకమవుతుంది. హైదరాబాద్ నగరాన్ని వరల్డ్ క్లాస్ మాడల్‌గా తీర్చిదిద్దేందుకు జరుగుతున్న ఈ మార్పులు నిజంగా అభినందనీయమని నగరవాసులు అంటున్నారు.

## ఎవరికోసమో తెలంగాణ హక్కులు వదులుకోం

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. ఢిల్లీలో ఇవాళ(శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఎవరితోనూ తాము వివాదం కోరుకోవడం లేదని.. ఎవరికోసమో తెలంగాణ హక్కులు వదులుకోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణాజిల్లాలో 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్ఓసీకి తాను అడిగినందుకు మాజీ మంత్రి హరీష్‌రావు తప్పుపడుతున్నారని.. ఆయన వాదనలో పస లేదని చెప్పారు. 2023లో కేంద్రానికి హరీష్‌రావు రాసిన లేఖలో కేవలం 405 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు అడిగారని గుర్తుచేశారు. తెలంగాణలో తమ ప్రాజెక్ట్‌లు పూర్తయి, పూర్తిస్థాయిలో నీటిని వినియోగించుకున్న తర్వాతే ఆంధ్రప్రదేశ్ వారి ప్రాజెక్ట్‌ల గురించి ఆలోచించాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. నీళ్లు, నిధుల పేరిట మోసపూరిత సెంటిమెంట్‌ని గతంలో బీఆర్ఎస్ నేతలు అడ్డుపెట్టుకున్నారని.. ఇప్పుడు జలాలను సంజీవని అని భావిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసిందని మండిపడ్డారు. గతంలో ఏపీకి అన్ని హక్కులు రాసిచ్చారని ఆరోపించారు. రాయలసీమను రత్నాలసీమ చేస్తానని మాజీ సీఎం కేసీఆర్ అన్నారని చెప్పుకొచ్చారు. గోదావరి జలాలను ఏపీ ఉపయోగించుకుంటే తప్పేంటని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 50 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందించారని చెప్పారు. ఈ ఏడాదిలో తెలంగాణలో పండిన అత్యధిక పంటలకు కాళేశ్వరం నీళ్లకు సంబంధం లేదని తేల్చిచెప్పారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులను ఏపీకి రాసిచింది కేసీఆర్, హరీష్‌రావులే అని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. తెలంగాణ ధాన్యాగారంగా మారేందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో సంబంధం లేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల హక్కులను కేసీఆర్, హరీష్‌రావే ఏపీకి రాసిచ్చారని ఆరోపించారు. జలవివాదాలు పెట్టుకోవడం తమ విధానం కాదని స్పష్టం చేశారు. చర్చలతోనే సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. జూలై 6, 7 తేదీల్లో మరోసారి ఢిల్లీలో పర్యటిస్తామని తెలిపారు. తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆర్, హరీష్‌రావే అని ఆరోపించారు. అధికారం కోల్పోయిన అసహనంలో హరీష్‌రావు ఉన్నారని విమర్శించారు. తాను కేంద్రమంత్రులను కలిసే ఒకరోజు ముందే కిషన్‌రెడ్డి కలిశారని చెప్పారు. కేటీఆర్‌కు కిషన్‌రెడ్డి లైజనింగ్ అధికారిగా పనిచేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని మోదీ, అమిత్‌షా అన్నారని గుర్తుచేశారు. కేబినెట్ నిర్ణయం తర్వాతే కాళేశ్వరం కట్టారని ఎంపీ ఈటల రాజేందర్ చెబుతున్నారని అన్నారు. ఏది నిజమో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక వచ్చాక స్పందిస్తా




-మొదటిపేజీ తరువాయి

తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు. న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తానే అభ్యర్థిని అని అజహరుద్దీన్ మాట్లాడటంలో తప్పు లేదన్న మహేశ్‌కుమార్‌గౌడ్.. గతంలో పోటీ చేసినందున తిరిగి తననే పోటీలో నిలుపుతారన్న భావనతో చెప్పి ఉంటారని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు వివరించారు.

## సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా..!

-మొదటిపేజీ తరువాయి



75 రోజులు దాటినా కూడా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అద్దం పడుతున్నది. ఒక సిద్దిపేట జిల్లాలోనే 50 శాతం రైతులకు డబ్బులు ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సన్‌ఫ్లవర్ రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వేస్తామని ప్రగల్భాలు పలికిన మంత్రి గారు. రెండు నెలలు దాటినా ఇప్పటికీ రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం శోచనీయం. వెంటనే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 1,116 కోట్ల సన్నాల బోనస్ డబ్బులతో పాటు సన్ ఫ్లవర్ రైతులకు పంట కొనుగోలు డబ్బులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతులను గోస పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ప్రతీచోట రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ముందు అబద్ధపు హామీలు, గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన మీరు, పాలన కూడా అదే అబద్ధాలతో నడిపిస్తున్నారు. అడుగడుగునా ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం బయటపడుతోంది. రుణమాఫీ 50 శాతం రైతులకి కూడా అందలేదు. పోయిన వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టారు. యాసంగిలో రైతు భరోసా సగం మందికి కూడా ఇవ్వలేదు. ఎన్నికల ముందు 15 వేల రైతు భరోసా అని చెప్పి మాట తప్పి 12,000కి పరిమితం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. రైతు కూలీల పరిస్థితి అయితే అధోగతే. ఎన్నికల హామీల్లో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి రైతులను మభ్యపెట్టి ఇప్పుడేమో సన్నాలకి పరిమితం చేసి ఆ సన్నాలకు కూడా ఎగనామం పెట్టారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా, యాసంగిలో కొనుగోలు చేసిన సన్నాలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం బోనస్ చెల్లించకపోవడం రైతులను వంచించడమే. ఎంతో కష్టపడి పంట పండించినా, అది ప్రభుత్వ కొనుగోళ్లు లేక దళారుల పాలవుతోంది. కొనుగోలు చేసిన పంటలకు డబ్బులు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం రైతులను మరింత దయనీయ స్థితికి నెడుతున్నది. యాసంగిలో బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తే తప్ప కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాని దుస్థితి. ఈ ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంట పెట్టుబడి సహాయం అందించడంలో వైఫల్యం. పండించిన పంటకు గిట్టుబాటు ధర కేటాయించడంలో వైఫల్యం. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం. ధాన్యం కొనుగోలు చేయడంలో వైఫల్యం. కొన్న ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రాష్ట్రంలో కొనుగోలు చేసిన సన్ ఫ్లవర్ పంటకు డబ్బులు విడుదల చేయాలని, అదేవిధంగా సన్నాలకు బోనస్ డబ్బులు కూడా విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## సంపాదకీయం

# కులగణనతో కొత్త ప్రయాణం

మార్చి 1, 2027 నుండి జరిగే జనగణనతోపాటు కులగణన చేపట్టేందుకు కేంద్రం అంగీకరించింది. భారతదేశంలో కులగణన చేపట్టాలని చాలా కాలంనుండి, వివిధ వర్గాలనుండి బిసి సంఘాల డిమాండు వస్తున్నప్పటికీ కేంద్రం ఎస్‌సి, ఎస్‌టి వరకు మాత్రమే జనగణనలో చేర్చటం జరిగింది. ఇప్పుడు ఎత్తులు పైఎత్తులతో నిర్ణయాలు తీసుకోవటం రాజకీయాల్లో సహజం. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే అర్థం చేసుకోవచ్చు. ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తున్నారు. హిందూ సమాజ ఏకీకరణకు, హిందూ సంస్కృతిపై ఆధారపడే జాతీయవాదానికి కులభావాలు, మమకారాలు అడ్డంకిగా ఉన్నాయన్నది సంఘ్ పరివార్ సైద్ధాంతిక అవగాహనగా ఇప్పటివరకు చలామణి అయింది. అందుకే కాంగ్రెస్ వైపు నుండి కులగణనకు సంబంధించి ఎన్ని సవాళ్లు ఎదురైనా బిజెపి నుంచి గాని, ఆర్‌ఎస్‌ఎస్ నుంచి గాని తమ విధానం ఇది అంటూ స్పష్టమైన ప్రకటనలు రాలేదు. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ బిజెపి వైపు నుంచి చాలా వ్యాఖ్యానాలు వచ్చాయి. రిజర్వేషన్లను రాజీవ్ గాంధీ లోక్‌సభలోని వ్యతిరేకించారంటూ విమర్శలు కురిపించారు. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరా గాంధీయే తొక్కిపెట్టారని ఆరోపణలు ఎక్కుపెట్టారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా సమయ, సందర్భాలను బట్టి అలాంటి ప్రకటనలు చేయలేదని చెప్పలేం. 2011లో జనగణనతోపాటు కులగణన చేస్తామని ఆనాడు కాంగ్రెస్ ప్రకటించి, ఆ తర్వాత సామాజిక, ఆర్థిక, కులగణన చేస్తామని చెప్పి, కులగణనను పక్కకు పెట్టింది. ఒకప్పటి విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలుచుకుని నాలుగేళ్ల నుంచి కాంగ్రెసు పార్టీ కార్యాచరణ అంతా దాని చుట్టూనే తిప్పుతోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సొంతంగా ఆధిక్యతను సాధించకుండా చేయడంలో కాంగ్రెస్ ప్రచారం బాగానే తోడ్పడింది. మోడీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బిజెపి రద్దు చేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ ప్రచారానికి ఉధృతిని ఉరవడిని తీసుకొచ్చారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తి చేశామని, దాన్ని మోడీ విమర్శించలేరని రేవంత్ రెడ్డి ఒకటికి పదిసార్లు చెప్పారు.ఒక రకంగా ఇప్పుడు అదే నిజమైంది. అయితే కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రం భవిష్యత్తులో రాజకీయంగా మళ్ళీ ఇబ్బంది పెట్టకుండా దీన్ని ఒడుపుగా అందుకొని తనకు ఉపకరించే రీతిలో ప్రయోగించుకోవటానికి బిజెపి సిద్ధమైంది. దీంతో ఎంతవరకు సఫలం అవుతుందో ఇప్పుడే చెప్పలేం. కానీ కులగణనపై కాంగ్రెస్ అనుకున్నంత స్థాయిలో రాజకీయంగా మరింత విజృంభించకుండా బిజెపి పావులు కదిపిందని అర్థం. వ్యూహ ప్రతివ్యూహాలు ఎలా ఉన్నప్పటికీ కుల జనాభాను ఎలా సేకరిస్తారు అన్న దానిపైనే భవిష్యత్తు ఫలితాలు ఆధారపడి ఉంటాయి. కులంతోపాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే రాజకీయ రంగమే చాలా ఒడిదుడుకులకు లోను కావాల్సి వస్తుంది. కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది. అందుకోసం రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు విధించిన 50% పరిమితిని ఎత్తివేయాలని గట్టిగా కోరుతున్నది. నిజానికి కాంగ్రెసుతోపాటు ప్రాంతీయ పార్టీలు కూడా అదే డిమాండ్‌ను ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. తెలంగాణలో చేపట్టిన కులగణనతో బిజెపి వర్గాలలో ప్రకంపనలు మొదలైనవి. 2027 మార్చి 1వ తేదీనుంచి చేపట్టే జనాభా లెక్కల సేకరణలో అంతర్భాగంగా కులాలవారీగా జనాభా గణాంకాలు కూడా సేకరించాలని నిర్ణయించడం దేశంలో ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈసారి రెండు దశల్లో జనగణన నిర్వహిస్తున్నారు. ఈ మేరకు షెడ్యూల్ విడుదల చేసింది. జూన్ 16 న గజిట్ విడుదల చేస్తున్నట్టు పేర్కొంది. భారతదేశంలో జనాభా లెక్కలను మొదటిసారిగా బ్రిటిష్ కాలంలో 1872లో చేపట్టడం జరిగింది. ఆ తర్వాత 1881 నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి దేశజనాభాను లెక్కించడం జరుగుతున్నది. మన దేశంలో జనాభా పెరుగుదల రేటు ఏకరీతిగా కనపడదు. 1901 నుండి 1921 మధ్య కాలంలో జనాభా వార్షిక పెరుగుదల రేటు కేవలం 0.2 శాతం మాత్రం ఉండగా, 1921- 51 మధ్యకాలంలో 1.2 శాతానికి పెరగడం జరిగింది. ఇక 1951- 81 కాలంలో 2.3 శాతంగా ఉన్న వార్షిక పెరుగుదల రేటు వల్ల 32 కోట్ల జనాభా అదనంగా పెరిగింది. 1951లో 36 కోట్ల ఉన్న దేశజనాభా 2001 నాటికి 102 కోట్లకు పెరగడాన్ని బట్టి మన దేశంలో 1.9 శాతం ఉన్నది. అయితే 1981 నుండి మాత్రం జనాభా పెరుగుదల రేటు తగ్గుతూ వస్తుండడం ఒక రకంగా శుభపరిణామమే. కానీ, అధిక జనాభా కలిగి ఉన్న మధ్య భారత రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల సమస్య తీవ్రతను గ్రహించాలి. 2021లో జనగణన నిర్వహించాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా వేశారు. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత జనగణన జరుగుతున్నది. ఈసారి జరిగే జనగణనకు విశేషమైన ప్రాధాన్యం ఉంది. కులాల జనాభా లెక్కలు కూడా సేకరించబోతున్నారు. కులగణన కోసం ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ తోపాటు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కులసంఘాలు కేంద్రంపై తీవ్ర ఒత్తిడి పెంచారు. ఇప్పటికే బీహార్, తెలంగాణలో రాష్ట్రప్రభుత్వాలు సొంతంగా కులగణన నిర్వహించాయి. దీంతో దేశమంతటా ఈ ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్లు ఊపందుకున్నాయి. కులగణన వివరాల ఆధారంగానే ప్రభుత్వ పథకాలు సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తే ఆ వర్గాలకు మేలు జరుగుతుందని మేధావులు, నిపుణులు సూచించారు. ఈ నేపథ్యంలో కేంద్రం కులగణనకు ఆమోదం తెలిపింది. కులగణన సేకరణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదా: తెలంగాణలో 134 కులాలు బిసి లిస్టులో ఉన్నాయి. కానీ కేంద్ర ఒబిసి లిస్టులో 86 కులాలు మాత్రమే ఉన్నాయి. సెన్సెస్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1948 ద్వారా సెన్సెస్ జరుగుతున్నది. ఇప్పుడు అన్ని మతాలలోని కులాల జనగణన జరుగుతున్నది. కాబట్టి ఆ సెన్సెస్ చట్టాన్ని కూడా అవసరమైన మేరకు సవరించాలి. సమగ్రంగా పారదర్శక విధానాలతో కులగణన చేపట్టాలి. ఈ కులగణన ద్వారా సామాజిక, ఆర్థిక అవసరమైతే రాజకీయ అంశాలను లెక్కించి రాబోయే కాలంలో తగు విధాన నిర్ణయాలు, ప్రణాళికలు రచించి మానవాభివృద్ధి సూచికలలో ముఖ్యంగా విద్య, ఆరోగ్యాలలో ఘన స్థానాన్ని మెరుగుపరచుకోవచ్చు.

# ఆరోగ్యం కోసం యోగాభ్యాసం



అష్టఐశ్వర్యాలు, విలాసవంతమైన సౌకర్యాలు ఎన్ని ఉన్నా ఆరోగ్యం జతకూడని జీవితాలు దుర్భరమే కదా. అనారోగ్యం చుట్టుముట్టినపుడు ఆరోగ్యం ప్రాధాన్యత అవగతం అవుతుంది. లక్షల ఖరీదైన మంచం, పరుపులు ఉన్నప్పటికీ పడుకోగానే నిద్రరాని వారు అభాగ్య నిరుపేదలే అవుతారు. ఔషధాలు కొనవచ్చు కాని, ఆరోగ్యాన్ని కొనలేము అన్నటికీ. ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య సంరక్షణకు గొడుగులు పట్టాలి. నిత్యం ఓ గంట లేదా అరగంట ఆరోగ్య భాగ్యానికి కేటాయించాలి. జ్వరం లేకపోవడం ఆరోగ్యంగా ఉన్నట్లు కాదని తెలుసుకోవాలి. 'యోగా' అనే పదానికి అర్థం 'ఐక్యత' లేదా 'కలయిక' అని తెలుసుకోవాలి. ఒక వ్యక్తి శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా, భావోద్వేగభరితంగా, సామాజికంగా, సాంస్కృతికంగా సమతుల్యంగా ఉన్నపుడే పూర్తి ఆరోగ్యం, శ్రేయస్సు (వెల్-బీయింగ్) ఒనగూడుతుందని ఐరాస - డబ్ల్యూహెచ్‌ఓ నిర్వచించింది. సనాతన భవ్య భారతానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని బహుకరిస్తున్న యోగా నినాదంగా "సర్వే సంతు నిరామయ (రోగాలకు దూరంగా ప్రజానీకం)" ధ్వనిస్తున్నది. సనాతనం భారత నాగరికత ప్రపంచ మానవాళికి అందించిన దివ్య ఆరోగ్య అస్త్రంగా "యోగా ప్రక్రియ" నేడు ప్రపంచవ్యాప్తంగా బహుళ ప్రచారం పొందుతున్నది. శాస్త్రీయ పద్ధతుల్లా శరీర అవయవాల కదలికలు, శ్వాస క్రియలు, ఏకాగ్రతకు ఉపకరించే శారీరక-మానసిక శ్రేయస్సు కోసం పాటించే అభ్యాసాలను వివరించే శాస్త్రమే "యోగా ప్రక్రియ" అని అర్థం చేసుకోవాలి. యోగా ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 21 జూన్‌న "అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఇంటర్నేషనల్ యోగా డే)" పాటించుట 21 జూన్ 2015 నుంచి ఆనవాయితీగా మారింది. అనారోగ్యాల నుంచి ఆరోగ్యం వైపు, ఆరోగ్యాన్ని ఆలింగనం చేసుకోవడం, మానసిక వికాసం పొందడం, పూర్తి మానవ శ్రేయస్సుకు ఉపకరించడమే లక్ష్యంగా యోగా వినియోగపడుతున్నది. అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025 ఇతివృత్తంగా "ఒకే ధరణి, ఒకే ఆరోగ్యం కోసం యోగాభ్యాసం (యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్)" అనబడే అంశాన్ని ఎంపిక చేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. పర్యావరణ ఆరోగ్యంతో మానవాళి ఆరోగ్యం ఆధారపడి ఉందని, భూమాతను పరిశుభ్రంగా ఉంచినపుడే జీవకోటి ఆరోగ్యం సిద్ధిస్తుందని మనకు తెలుసు. యోగాభ్యాసం చేసుకుంటూ, భూగ్రహం కాలుష్యాన్ని కట్టడి చేసుకుంటూ మానవాళి ఆయురారోగ్యాలతో జీవితాలను కొనసాగించాలని ఈ వేదిక ప్రచారం చేస్తున్నది. యోగాభ్యాసం ఆచరించిన వారికి శరీర అవయవాలు తేలికగా కదలడం, శరీరం దృఢ పడడం, కండరాలు-కీళ్లు బలపడడం, అవయవ సమతుల్యత/సమన్వయం పెరగడం, హృదయ ఆరోగ్యం మెరుగుపడడం, శ్వాస క్రియ గాడిన పడడం, పలు రకాల నొప్పులు తగ్గడం, జీవనశైలి రుగ్మతలైన బిపీ-షుగర్లు అదుపులో ఉండడం లాంటి శారీరక ప్రయోజనాలు కలుగుతాయి. వీటికి తోడుగా ఒత్తిడి-ఆందోళన-ఆవేదనలు తగ్గడం, మూడ్ స్థిరంగా ఉండడం, నాణ్యమైన నిద్ర రావడం, ఏకాగ్రత-స్పష్టత పెరగడం, భావోద్వేగ నియంత్రణ ఫలించడం, మానసిక ప్రశాంతత ఒనగూడడం లాంటి మానసిక ప్రయోజనాలు యోగాభ్యాసం వల్ల కలుగుతాయి. ఇలా శారీరక సమతుల్యతతో మానసిక సమన్వయం కూడా జతకూడితే పూర్తి శ్రేయస్సు కలుగుతుందనితెలుసుకోవాలి. వీటికి తోడుగా యోగా బోధనలో భాగంగా కాలుష్యరహిత జీవన విధానం కూడా పరిచయం చేయడం జరుగుతుందని తెలుసుకోవాలి. ఎముకలకు సంబంధించిన చికిత్సలు, స్ట్రోక్ రికవరీ, దీర్ఘకాలిక బెడ్ రెస్ట్ తీసుకోవడం, నొప్పులకు వైద్యం, క్యాన్సర్ రికవరీ, ప్రసవం అయిన అనారోగ్య తల్లులు లాంటి వారు పరిమిత స్థాయిలో నిపుణుల సమక్షంలో యోగా పాటిస్తే ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలుసుకోవాలి. తొలిసారి యోగా చేస్తున్న వ్యక్తులకు పరిచయం చేసే యోగాసన ప్రక్రియల్లో తాడాసనా, బాలాసనా, భుజంగాసనా, మార్జరియాసన-బిటిలాసనా, సుఖాసనా, సేతుబంధాసనా లాంటివని బహుళ ప్రచారం పొందాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేదికగా స్థానికంగా యోగా శిబిరాల నిర్వహణ, ఆన్‌లైన్ తరగతులు, హరిత యోగా, మాస్ యోగా, శ్వాసక్రియ అభ్యాసాలు, యోగా ప్రయోజనాల పట్ల అవగాహనలు-కార్యశాలలు-సదస్సులు, యోగా ప్రక్రియలో దాగిన అనంత శక్తిని వివరించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించాలి. రోజూ గంట తరబడి సమయం వెచ్చించాల్సిన పని లేదని, కనీసం 30 నిమిషాల యోగా ఏకాగ్రత సరిపోతుందని మనందరం తెలుసుకోవాలి. ఒకే సారి ఒక భంగిమ, ఒక శ్వాస, ఒక కదలిక చేయడమే యోగా ప్రక్రియకు పునాది.ఆరోగ్యకర ధరిణితో మానవుడు స్నేహం చేసినపుడే జీవకోటి సంపూర్ణ ఆరోగ్యం ఫలిస్తుందని తెలుసుకోవాలి. యోగాకు మన జీవనశైలిలో తగు సమయాన్ని ఇవ్వాలి, సంపూర్ణ శ్రేయస్సును పొందాలి.

# మిడిల్ ఈస్ట్ మరో అగ్నిపర్వతం



ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య నెలకొన్న సుదీర్ఘ శత్రుత్వం తాజాగా మరోసారి మిడిల్ ఈస్ట్ భౌగోళిక, రాజకీయ సమీకరణాలను వణికించే స్థాయికి చేరింది. 2024 ఏప్రిల్‌లో ఇరాన్ తన భూభాగం నుండి నేరుగా ఇజ్రాయిల్‌పై భారీ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడటం, అనంతరం ఇజ్రాయిల్ కౌంటర్‌స్ట్రైక్స్ చేయడం ద్వారా ఈ ఉద్రిక్తత క్షణాల్లోనే ప్రాదేశిక యుద్ధమవుతుందని ప్రపంచాన్ని కలవర పెట్టింది. ఇజ్రాయిల్‌కి చెందిన అత్యంత కీలకమైన రక్షణ సమాఖ్య అయిన మోసాద్ మాజీ అధికారి ఇలా అన్నారు: "ఇది మిడిల్ ఈస్ట్‌లో రెండో వరల్డ్ వార్‌కి సంకేతం కావొచ్చు. కానీ ఇప్పుడు జరిగేది బాంబులతో కాదు - సంచలనాలతో, మిత్ర శత్రువుల మార్పులతో." ఈ సంఘటనకు తలదన్నేలా 2024 ఏప్రిల్ 13న ఇరాన్ దాదాపు 300కి పైగా డ్రోన్‌లు, క్రూజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయిల్‌పై నేరుగా దాడికి దిగింది. ఇదే మొదటిసారి ఇరాన్ తాము అటాక్ చేస్తున్నట్లు ఓపెన్‌గా ప్రకటించి, తాము ప్రత్యక్ష యుద్ధంలో ఉన్నామంటూ ప్రపంచం ముందుకు వచ్చింది. ఇది అంతకుముందు ఏ దేశం చేసిన ధైర్యం కాదు. ఎందుకంటే ఇజ్రాయిల్ ఎప్పుడూ తన ప్రాధాన్యత ఉన్న లక్ష్యాలను విచక్షణ లేకుండా ధ్వంసం చేయడంలో పేరొందింది. అయితే ఈ దాడికి తలకాయగా నిలిచింది ఏప్రిల్ 1న ఇజ్రాయిల్ బెరుత్‌లోని ఇరాన్ దౌత్య కార్యాలయం (డిప్లోమాటిక్ మిషన్) పై జరిపిన గూఢచర్య దాడి. ఆ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌కి చెందిన కీలక సైనికాధికారులు హతమయ్యారు. దానికే ప్రతీకారంగా ఈ పెద్ద ఎత్తున దాడిని ఇరాన్ ప్రారంభించింది. ఇజ్రాయిల్ దీనికి తక్షణమే సమాధానంగా ఎదురుదాడి చేసి, అంతరిక్షం లోనే వాటిలో 99% క్షిపణులను అడ్డుకోవడంలో విజయవంతమైంది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాల సహకారంతో ఇజ్రాయిల్ ఆ ఎదురు దాడిని మరింత దృఢతతో తిప్పికొట్టింది. ఇరాన్ దాడి తర్వాత మళ్లీ ఇజ్రాయిల్ మరోసారి ఇరాన్ లోపలున్న ఆయుధ ఉత్పత్తి కేంద్రాలపై పలు బాంబుల దాడులు నిర్వహించింది. ఇప్పుడు ప్రశ్న - ఈ దాడులకు కారణాలు ఏమిటి? ఇది కేవలం ఒక దౌత్య సంస్థపై జరిపిన హత్యకు ప్రతీకారమేనా? లేక దీనికంటే లోతైన రాజకీయ, మతపరమైన అంశాలున్నాయా? ఇజ్రాయిల్-ఇరాన్ ద్వంద్వం కొత్తది కాదు. 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం జరిగిన తర్వాత ఆ దేశం పూర్తి స్థాయిలో అమెరికా-ఇజ్రాయిల్ వ్యతిరేక శిబిరంలో చేరిపోయింది. షియా మతాధిపత్యాన్ని రక్షించడమే లక్ష్యంగా హిజ్బుల్లా, హమాస్ వంటి సంస్థలకు ఇరాన్ అందిస్తున్న మద్దతు ద్వారా ఈ పరిణామాలు మరింత వేగం పుంజుకున్నాయి. ఇరాన్ అణుశక్తిని అభివృద్ధి చేస్తూ, బాంబు తయారీ దశకు చేరుతున్నదన్న అనుమానాలు గత పదేళ్లుగా ప్రపంచాన్ని కలవర. పెడుతున్నాయి. ఇజ్రాయిల్‌కి ఇది గుండెల్లో రాయి. గతంలో కొన్ని సార్లు మోసాద్ గూఢచారులు ఇరాన్‌లోని అణు శాస్త్రవేత్తలను హత్య చేసిన దాఖలాలు ఉన్నాయి. ఇరాన్ తాము తక్కువ స్థాయిలో ఉన్నామని భావించడమే కాకుండా, తాము శక్తివంతంగా ఉన్నామన్న సందేశాన్ని ప్రపంచానికి ఇవ్వాలనుకుంది. అదే సమయంలో దేశంలో పెరుగుతున్న ప్రజాస్వామ్య వ్యతిరేకత, ఆర్థిక సంక్షోభం, యువతలో వ్యతిరేక భావాలను భద్రత దృష్టితో బయటకువచ్చిన ఆవేశాన్ని యుద్ధ సంచలనం ద్వారా మూలగానే పరిష్కరించాలన్న ఉద్దేశమూ ఉంది. ఇరాన్ దాడిపై అమెరికా స్పందన అనేక ఆశ్చర్యాలను కలిగించింది. అధ్యక్షుడు జో బైడెన్ స్పష్టం చేశారు - "ఇజ్రాయిల్‌పై దాడిని మేము ఖండిస్తున్నాం. కానీ ఇది యుద్ధానికి దారి తీసేలా కాకుండా నియంత్రణ అవసరం." అంటే అమెరికా తన సంప్రదాయ మిత్రుడికి మద్దతిస్తూనే, ప్రాదేశిక యుద్ధాన్ని నివారించాలన్న నిబద్ధతను ప్రదర్శించింది. అదే సమయంలో యుఎన్ భద్రతామండలి అత్యవసర సమావేశం నిర్వహించి, ఇరాన్ దాడిని ఖండిస్తూ తీర్మానం చేసింది. భారతదేశం సహా ప్రపంచ దేశాలన్నీ ఈ ఘటనపై చింతన వ్యక్తం చేశాయి. చైనా, రష్యా తదితరులు మౌనంగా స్పందించగా, అరబ్ దేశాలు - సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ - ఈ దాడులపై ఆందోళన వ్యక్తం చేసి మళ్లీ చర్చల ద్వారా పరిష్కారం కోరాయి. ఈ ఘటన ఫలితాలు కొన్ని కీలక ప్రాతినిధ్యాలు సూచిస్తున్నాయి. మొదటిగా, ఈ దాడులు మిడిల్ ఈస్ట్‌లో స్తబ్ధంగా ఉన్న శక్తుల పోరాటానికి మళ్లీ నిప్పంటించాయి. రెండవది, ఇజ్రాయిల్‌కి నేరుగా దాడికి దిగడం ద్వారా ఇరాన్ తన భయపడే మనస్తత్వాన్ని పక్కనపెట్టి కొత్త దారిలో అడుగుపెట్టింది. మూడవది, ఈ దాడుల వల్ల ఖతార్, లెబనాన్, సిరియా, ఇరాక్ వంటి దేశాల్లో సున్నీ-షియా ఘర్షణలు మళ్లీ భయంకరంగా మారే అవకాశముంది. అంతేకాదు, గాజా యుద్ధం ఇప్పటికీ కొనసాగుతుండగా, ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య నేరుగా ఘర్షణ జరగడం ఫలితంగా పశ్చిమ ఆసియా లో మానవీయ సంక్షోభం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఆయిల్ ధరలు పెరగడం, షిప్పింగ్ మార్గాల్లో అంతరాయాలు రావడం వంటి ప్రపంచ ఆర్థిక ప్రభావాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇది కేవలం రెండు దేశాల మధ్య మిలిటరీ కాంక్షల పోరాటం కాదు. ఇది మతం, రాజకీయ స్వాధీనం, భద్రతా ఆందోళన, ప్రపంచ శక్తుల ప్రయోజనాల మిశ్రమ సమీకరణ. ఈ మినీ యుద్ధం ఇక మౌలికంగా మార్చుకునే ప్రమాదమున్నది. చరిత్ర గమనాన్ని చూసినట్లయితే, 2006 హిజ్బుల్లా-ఇజ్రాయిల్ యుద్ధం, 2019 సౌదీ అరాంకోపై డ్రోన్ దాడి, 2021 గాజా సంక్షోభం వంటి ఉదాహరణలు మిడిల్ ఈస్ట్‌లో ఎప్పుడెప్పుడు మంటలు చెలరేగే అవకాశం ఉందని స్పష్టం చేస్తాయి. ఈ నేపథ్యంలో, శాంతి కోరిక కేవలం మాటలకే పరిమితమై పోకుండా, ప్రాతినిధ్య సమూహాల నడుమ చర్చల వేదికలు ఏర్పాటు చేయాలి. ఇజ్రాయిల్‌కు భద్రతా హామీ, ఇరాన్‌కు అణు అభివృద్ధిపై పారదర్శకత - ఈ రెండు అంశాలు ఒకే సమయంలో సాధ్యమవ్వాలి. లేకపోతే మిడిల్ ఈస్ట్‌లోని అగ్ని పర్వతం మళ్లీ బద్దలయ్యే ప్రమాదం తప్పదు.

# చదువుకుంటేనే ప్రతి సమస్యకు సమాధానం దొరుకుతుంది

## తపస్వినికిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవంలో - రమాదేవి





**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** విద్యఅనేది సమాజాన్ని మార్చడానికి ఒక ఆయుధంలా పనిచేస్తుందని మనకు ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి విద్య ఒక్కటే మార్గమని కాంగ్రెస్ నాయకురాలు రెండో వార్డు మాజీ కౌన్సిలర్ రమాదేవి అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణము బ్రాహ్మణ వీధి 2 వార్డ్ నందు తపస్విని కిడ్స్ ప్లే స్కూల్ అండ్ డే కేర్ సెంటర్ ప్రారంభ కార్యక్రమానికి హాజరైన రమాదేవి పాఠశాల నిర్వాహకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమంము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గాంధీ చౌక్,పరిసర ప్రాంతాల్లో, పాత పట్టణంకావడంతో అక్షరాస్యత సరిగా లేనటువంటి తల్లిదండ్రులు, తమ పిల్లలను దూరప్రాంతాలకు పంపించి సరైన విద్యను,పొందలేక పోతున్నారనిఇది గమనించి ఈ పాఠశాల నిర్వాహకులు, చాలా చక్కటి వాతావరణంలో రంగురంగుల బొమ్మలతో, అన్ని రకాల ఆటవస్తుల సౌకర్యాలు కల్పించి, చిన్నారులకు ప్రీ ప్రైమరీ పాఠశాలను నెలకొల్పడం స్థానిక కౌన్సిలర్ గా నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, సీనియర్ న్యాయవాది బాలయ్య యాదవ్, సీనియర్




పాత్రికేయుడు బండారు గోపాల్ హాజరైనారు వారిని నిర్వాహకులు రామకృష్ణారెడ్డి, గోపీనాథ చారి, సుధాకర్ రెడ్డిలు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామ్ రెడ్డి, ఉపాధ్యాయినీలు, చిన్నారి బాల బాలికలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ద్వారా గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు అందజేత


## ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ మండల కేంద్రంలో 1వ వార్డు, 2వార్డు, 3వ వార్డు, 4వ వార్డు 5వ వార్డు 6వ వార్డు 7వ వార్డు 8 వార్డులల్లో ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా మెడికల్ కిట్టు లో భాగంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో అమనగల్ మున్సిపాలిటీలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పత్యా నాయక్, నాగిళ్ళ జగన్, వరికుప్పల గణేష్, బయ్యా దేవేందర్, రేపని శివ, శ్రీశైలం, పల్లె గిరి, వసుపుల రవి,కిషోర్ నాయక్ వరికుప్పల నిరంజన్, కాలే విక్రమ్, విమలమ్మ, లలితమ్మ, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటి కె.సి.ఆర్ కి అండగా నిలుద్దాం

## ఘనపూర్ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ గణపురం వనపర్తి జిల్లా :** బి.ఆర్.ఎస్ ఘనపూర్ మండల ముఖ్య నాయకుల సమావేశం పార్టీ అధ్యక్షులు రాళ్ళ.కృష్ణయ్య స్వగృహంలో జరిగింది. ఇట్టి సమావేశంలో ముఖ్య అతిథిగానిరంజన్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి అని మండల నాయకులు గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకం కావాలని 19నెలల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి ప్రజలకు చేరువకావాలని పిలుపునిచ్చారు. ప్రజల మన్ననలను పొందిన నాయకులను గుర్తించి వారికి అవకాశం ఇవ్వాలని అన్నారు. పార్టీ పట్ల నిబద్ధత,నాయకుని పట్ల విశ్వాసం ఉన్న నాయకులకు పార్టీ అవకాశం ఇస్తుందని అన్నారు. పార్టీలో ఉంటూ ఇతర పార్టీలకు సహకరించే నమ్మకద్రోహుల పట్ల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజలు స్థిర నిర్ణయానికి వచ్చినారని కె.సి.ఆర్ హయాములో జరిగిన సంక్షేమం నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఎట్లా నిర్వీర్యం అయినాయో స్పష్టమైన అవగాహనతో ఉన్నారని అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ వారికి అండగా నిలవాలని నిరంజన్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,మాజీ మార్కెట్ ఛైర్మెన్ లక్ష్మారెడ్డి,మాజీ జడ్పిటిసి సామ్యా నాయక్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బాలేశ్వర్ రెడ్డి, ఎస్.టి సెల్ జిల్లా నాయకులు జాత్రు నాయక్,మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ గ్రామాల అధ్యక్షులు ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**అగ్నిధార న్యూస్ మంథని :** పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ....**

గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. బట్టుపల్లి గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక క్యాంపులో ప్రజల నుంచి ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ , నరేగా జాబ్ కార్డు, మొదలగు వివిధ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరించి అర్హులైన వారందరికీ అందిస్తామని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించి ప్రతి కార్యక్రమం సాక్షి రేషన్ పద్ధతిలో గిరిజన ఆదివాసులందరికీ అందించేందుకు ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం అవగాహన క్యాంప్ ఏర్పాటు చేశామని, ప్రజలు ఈ క్యాంప్ ను వినియోగించుకుని ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు తమ దరఖాస్తులను సమర్పించి అర్హులైన వారు లబ్ధి పొందాలని కలెక్టర్ కోరారు.

**గిరిజన ఆదివాసీలకు ఇందిరా గిరిజన సౌర వికాసం పథకం :**

పోడు భూముల పట్టాలు ఉన్న గిరిజన ఆదివాసీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరా గిరిజన సౌర వికాసం పథకం కింద ఉచితంగా సౌర విద్యుత్ మోటార్, డ్రిప్ సౌకర్యం ఆరు లక్షల రూపాయలు ఖర్చు చేసి అందిస్తున్నారని, దీనికోసం కనీసం 5 ఎకరాల భూమి ఉండాలని, మన జిల్లాలో అంత విస్తీర్ణంలో ఒక్కరి దగ్గరే పోడు భూములు లేనందున, 2,3 గిరిజన రైతులు కలిసి వస్తే సంయుక్తంగా 5 ఎకరాల బ్లాక్ తయారు చేసి ఈ పథకం వర్తింప చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక (9) సంఘాలకు ఒక కోటి రూ.మంజూరు



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 20** మందమర్రి మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళికలో భాగంగా,మెప్మా స్వయం సహాయక (9)సంఘాలకు 1 కోటి రూపాయలు స్థానిక స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కళ్యాణి ఖని బ్రాంచి ద్వారా.. రుణాలు మంజూరు చేయడం జరిగింది. ఇచ్చినటువంటి రుణాలను సద్వినియోగం చేసుకొని,ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,భవిష్యత్తులో. ఇంకా ఎక్కువ ఆర్థిక సహాయం బ్యాంకు ల తరపున అందిస్తామని బ్రాంచ్ మేనేజర్ మల్లవరపు శ్రీకాంత్.సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ మహేందర్,బ్యాంకు సిబ్బంది నిహారిక, అశోక్,ప్రసాద్ మెప్మా టిఎంసి ఏనుగు రఘురాం,మెప్మా ఆర్పీలు సంఘ సభ్యురాలు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లకు భూమి పూజ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు ఎంపీడీవో వెంకట్ రాములు భూమిపూజ చేశారు. ఇల్లు లేని ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం రోజున మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసి మాట్లాడారు. సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. మార్చాల గ్రామంలో 29 ఇళ్లు మంజూరు కాగా ఈ రోజు 15 ఇళ్లను జియో ట్యాగింగ్ చేసి భూమి పూజ చేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి బండపల్లి రమేష్ అన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థికి సన్మానం

**ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం గాజులోని బావి తండాకు చెందిన రామావత్ తరుణ్ జె ఈ ఈ, ఐ ఐ టి లో భారతదేశంలో 56 వ ర్యాంకు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తరుణ్ కి శాలువాతో హైదరాబాదులోని తన నివాసంలో అబ్బాయి తండ్రి రవి నాయక్ తో విద్యార్థిని సన్మానించడం జరిగింది. ఇంటర్మీడియట్‌లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నారాయణ యునివర్సిటీ విద్యాలయంలో చదువుకొని నారాయణ ఐటి ఐ జె ఈ ఈ అకాడమీలో హైదరాబాద్ సాధించడం జరిగింది అని తరుణ్ కి ముందు ముందు పై చదువులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఉప్పల వెంకటేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు, మాజీ తుమ్మలకుంట సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ వెంకటేష్, కుర్ర కృష్ణ, తెలగమల్ల వంశీ రమేష్ దేస్ గల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామనికి చెందిన అంతేం నారాయణ అనారోగ్య తో బాధపడకు మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక బి ఆర్ ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3000వేల రూపాయలను గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ గ్రామ నాయకులు జంగయ్య శ్రీనివాస్ రెడ్డి వెంకటయ్య పర్వతాలు పాండు విజయ్ కుమార్ చందు వెంకటయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత కంటి వైద్య శిబిరం





**జూలై 05 శనివారం నుండి 13 ఆదివారం వరకు,**

**కల్వకుర్తి సి కె ఆర్ ఫంక్షన్ హాల్**

**పలు గ్రామాలలో సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం పోస్టర్ ఆవిష్కరణ**

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్ శంకర నేత్రాలయ చెన్నై సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరం పోస్టర్స్ ఆవిష్కరణ కల్వకుర్తి మండలంలోని మార్చాల, యంగంపల్లి, జిల్లెల్ల, కుర్మిద్ద,పంజుగుల,ముకురాల, లింగాసానిపల్లి, గుండూరు, రఘుపతిపేట గ్రామాల్లో నిర్వహించిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు స్థానిక నాయకులు మాట్లాడుతూ,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గ మరియు పరిసర ప్రాంత నిరుపేదల ప్రజలను దృషితో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గత సంవత్సరం కాలంగా వెల్దండ, మరియు ఆమనగల్ మండల కేంద్రంలో నిర్వహించిన రెండు క్యాంపులకు దాదాపు 10 వేల మందికి పైగా హాజరవ్వగా, 8వేల మందికి కంటి పరీక్షల్లో,6 వేల మందికి పైగా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసారు,290 మందికి పైగా కంటి శుక్లాల పేషెంట్లకు కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసి నిరుపేదల కంటి వెలుగులా నిలుస్తూ మూడవ క్యాంప్ కల్వకుర్తి నిర్వహిస్తున్నారని, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు ప్రతి ఒక్కరికి తెలియపరిచి, అందరు వినియోగించుకోనే ఉద్దేశంతోనే ప్రతి గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాలరాజు,మాజీ సర్పంచ్ వెంకటయ్య,మార్చాల మాజీ వార్డు సభ్యులు భారతి రెడ్డి సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి మాలిక్, మహేందర్ రమేష్ వినోద్ రెడ్డి, తిరుపతి రెడ్డి,రేణువాసు రెడ్డి, నాగరాజులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యూసుఫ్ బాబా,గణేష్, శ్రీపతి శేఖర్,శ్రీను,జాన్సీరాణి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాత శిశు ఆరోగ్య కేంద్రం లో ప్రసవ సేవలు వినియోగించుకోవాలి

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

### - డాక్టర్ జి అన్నా ప్రసన్నకుమారి

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణంలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి సందర్శించారు. శుక్రవారం ఉదయం కాన్పు జరిగిన కేసును పరిశీలించారు. వారికి అందుచున్న ప్రసూతి సేవల గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తపరిచారు. మంథనికి చెందిన యం. గీత ప్రసూతి కొరకు ఆసుపత్రి యందు అడ్మిట్ అయి ఉండగా సాయంత్రం ప్రసూతి అయ్యే అవకాశం ఉన్నదని అన్నారు. ఈ కేంద్రం నందు గైనకాలజిస్ట్ డాక్టర్ బి. సోని ఉదయం9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటారని అన్నారు. మంథని పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ కేంద్రం యందలి ప్రసూతి సేవలు వినియోగించుకోవాలని, కాన్పు చేయించుకొనుటకు రావాలని ఈ సందర్భంగా కోరారు.

**రేని హాస్పిటల్ తనిఖీ :**

స్థానిక ప్రైవేట్ రేని హాస్పిటల్ యాజమాన్యం రిజిస్ట్రేషన్ రెన్యువల్ కు దరఖాస్తు చేసుకోగా శుక్రవారం తనఖి నిర్వహించారు. ఈ తనఖీలలో ఆస్పత్రి నందు ఎక్స్ పైర్డ్ అయిన ఎమర్జెన్సీ మందులు ఎక్స్ రే రూ యందు ఎక్స్ పైర్డ్ అయిన ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ను గుర్తించడం జరిగినది అని అన్నారు. అందుకు గాను నోటీసులు జారీ చేస్తామని అన్నారు. ఎమర్జెన్సీ రూమ్ యందు అబ్జర్వేషన్ కోసం పేషంట్ కేస్ షీట్ లు మెయింటైన్ చేయడం లేదు అని అన్నారు. డాక్టర్ ల పేర్ల పట్టిక యందు వున్న డాక్టర్లు వారి కన్సల్టెంట్ సమయం లో ఆసుపత్రి యందు అందుబాటులో ఉండాలి అని అన్నారు. వీటిని సరిచేసుకోవాలని హెచ్చరించారు. అపుడే రెన్యువల్ దరఖాస్తు పరిశీలిస్తాం అని అన్నారు.

## నిషేధిత నకిలీ పత్తి విత్తనాల పట్టివేత


**అదుపులో ఇద్దరు నిందితుల అరెస్ట్**

**40కిలోల నిషేధిత పత్తి విత్తనాలు పట్టివేత**

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 20** మంచిర్యాల జిల్లా మందమర్రి సర్కిల్ పరిధిలో నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టే లక్ష్యంతో,డేగ కన్నుతో ముందుకు సాగుతున్న మందమర్రి పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఒక సంయుక్త ఆపరేషన్ నిర్వహించారు. శుక్రవారం ఉదయం, కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేని నకిలీ పత్తి విత్తనాలను అక్రమంగా రైతులకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందింది. ఈ సమాచారం మేరకు,మందమర్రి ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో.. పోలీసు సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతిలతో కూడిన బృందం ఊరు మందమర్రి గ్రామ సమీపంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద తనిఖీలు నిర్వహించింది.తనిఖీల సమయంలో, ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి విచారించగా, వారి వద్ద ఎలాంటి పత్రాలు, బిల్లులు,లేబుల్స్ లేని 40 కిలోల నకిలీ పత్తి విత్తనాల బస్తాను గుర్తించడం జరిగింది. సుమారు రూ.1,00,000 విలువ చేసే ఈ నకిలీ విత్తనాలను తక్షణమే స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను మందమర్రి మండలం, బురదగూడెం గ్రామానికి చెందిన మువ్వ గౌతమ్ మరియు ముంద్రు మణి గా గుర్తించారు. విచారణలో,వారు ఈ విత్తనాలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు అంగీకరించారు.మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్మయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు,ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించి నకిలీ విత్తనాలను పట్టుకున్న మందమర్రి పోలీస్ బృందాన్ని,ముఖ్యంగా ఏ ఎస్ ఐ కె.మల్లేష్, కానిస్టేబుళ్లు జె. విశ్వనాథ్,సురేందర్, మరియు చైతన్య కుమార్ లను మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ ఐ రాజశేఖర్ అభినందించడం జరిగింది.

# మేం నీళ్లెందుకు ఇవ్వాలి? కెనాల్ ప్లాన్‌ను వ్యతిరేకించిన ఒమర్ అబ్దుల్లా


**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్ జలాలను ఉత్తరాది రాష్ట్రాలకు అనుసంధానించే కెనాల్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వ్యతిరేకించారు. మొదట తమ జలాలను తాము వాడుకోవాలని, జమ్ములో కరవు తరహా పరిస్థితి ఉందని, తామెందుకు పంజాబ్‌కు జలాలు పంపాలని ఆయన ప్రశ్నించారు. సింధు జాలాల వ్యవస్థ నుంచి జమ్ముకశ్మీర్ షేర్‌లోని మిగులు జలాలను పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌కు మళ్లించేందుకు 113 కిలోమీటర్ల కెనాల్ ప్రాజెక్టుకు ప్లాన్ జరుగుతోంది. దీనిపై ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ, సింధు జలాల ఒప్పందం కింద పంజాబ్ ఇప్పటికే జలాలు పొందుతోందని చెప్పారు. 'మాకు అవసరమైతే వాళ్లు నీళ్లిస్తారా?' అని ప్రశ్నించారు. పఠాన్‌కోట్‌లో షాపుర్‌కండి ఆనకట్ట నిర్మాణానికి సంబంధించి 45 ఏళ్లుగా పంజాబ్, జమ్ముకశ్మీర్ ప్రభుత్వాల మధ్య



వివాదం కొనసాగుతోంది. 1979లో రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగినా కేంద్రం మధ్యవర్తిత్వంలో 2018లోనే ఇది కార్యరూపం దాల్చింది. పాత వివాదాన్ని ఒమర్ అబ్దుల్లా ప్రస్తావిస్తూ, సింధు జలాల ఒప్పందం కింద ఇప్పటికే పంజాబ్‌కు నీళ్లందుతున్నాయని, మాకు అవసరమైనప్పుడు వాళ్లు నీళ్లిస్తారా అని ప్రశ్నించారు. తమను చాలా ఏళ్లుగా కంటతడిపెట్టేలా వాళ్లు (పంజాబ్) చేశారని, ఇప్పుడు ముందుగా మేము జలాలు వాడుకుని, ఇతరుల గురించి ఆలోచిస్తామని చెప్పారు. కాగా, సింధు జలాల ఒప్పందం కింద పాకిస్థాన్‌కు ఉద్దేశించిన జలాలను పంజాబ్, రాజస్థాన్, హర్యానాకు మళ్లించాలని కేంద్రం నిర్ణయించినట్టు పలు మీడియాలో ఇటీవల కథనాలు వచ్చాయి. ఈ నిర్ణయాన్ని యుద్ధప్రాతిపదికన అమలు చేసేందుకు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై జలశక్తి మంత్రి ఇప్పటికే దృష్టి సారించారని చెబుతున్నారు. పాకిస్థాన్‌కు వెళ్లే చుక్కనీరు కూడా వృథా కారాదని మంత్రిత్వ శాఖ పట్టుదలగా ఉందని చెబుతున్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై కఠిన చర్యల్లో భాగంగా సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది.

# యోగీ సర్కార్ లిస్ట్ మామూలుగా లేదే

**లక్నో :** 2017లో బీజేపీ ఉత్తరప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చింది. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి నుంచి ఉత్తరప్రదేశ్ అంతటా పోలీసు ఎన్‌కౌంటర్లలో గణనీయమైన పెరుగుదల ఉందని ఇటీవలి డేటా వెల్లడిస్తోంది. ఈ ఆపరేషన్లలో అనేక మంది నేరస్థులు హతమయ్యారు. అలాగే వేల సంఖ్యలో పలువురు గాయపడ్డారు. అయితే తాజాగా మొట్ట మొదటిసారి ఉత్తరప్రదేశ్ పోలీసులు గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర నేర నిరోధక కార్యకలాపాలపై సమగ్ర డేటాను విడుదల చేశారు.యాక్టింగ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) రాజీవ్ కృష్ణ విడుదల చేసిన డేటా ప్రకారం.. 2017 నుంచి 2024 మధ్య పోలీసు ఎన్‌కౌంటర్లలో మొత్తం 234 మంది కరడుగట్టిన నేరస్థులు హతమయ్యారు. అదనంగా ఈ ఘర్షణల్లో 9,202 మంది నేరస్థులు గాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నేరాలకు వ్యతిరేకంగా కఠినమైన జీరో-టాలరెన్స్ విధానాన్ని అమలు చేసింది. గత ఎనిమిది సంవత్సరాలలో ఉత్తరప్రదేశ్ అంతటా 14,741 ఎన్‌కౌంటర్ సంఘటనలు జరిగాయి. ఈ ఆపరేషన్లలో 30,293 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు. అయితే ఎన్‌కౌంటర్ ఆపరేషన్స్ సమయంలో పోలీసులు కూడా మరణించారు. విధి నిర్వహణలో నేరస్థులతో పోరాడుతున్నప్పుడు 18 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే 1,700 మంది పోలీసులు గాయపడ్డారు.డేటా ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా చూసుకుంటే మీరట్ జోన్‌లో అత్యధికంగా ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. మొత్తం 4,183 ఆపరేషన్లలో 7,871 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు. 2,839 మంది గాయపడ్డారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో 77 మంది భయంకరమైన నేరస్థులు మరణించారు. అలాగే ఇద్దరు పోలీసులు వీరమరణం పొందగా, 452 మంది గాయపడ్డారు. వారణాసిలో 1,041 ఎన్‌కౌంటర్‌లలో 2,009 మంది నేరస్థులను అరెస్టు చేశారు. 605 మంది గాయపడ్డారు, 26 మంది మరణించారు. 96 మంది పోలీసు అధికారులు గాయపడ్డారు. అలాగే ఆగ్రా జోన్‌లో 2,288 ఎన్‌కౌంటర్ సంఘటనలు జరిగాయి. దీని ఫలితంగా 5,496 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు, 715 మంది గాయపడ్డారు. 19 మంది మరణించారు. ఎన్‌కౌంటర్ సమయంలో 56 మంది పోలీసులు కూడా గాయపడ్డారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని జిల్లెల్ల గ్రామం లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది.ఈసందర్భంగా పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న ఉప్పల వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ ఎంపిటిసి శోభా శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గుమ్మకొండ రాజు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా యూత్ నాయకులు ముత్యాల రమేష్, ముత్యాల నరేష్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్,గ్రామ పెద్దలు పాండు రంగా రెడ్డి,యాదయ్య, ఇదమయ్య,అంజయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సుందిళ్ల బ్యారేజీని సందర్శించిన పెద్దపల్లి ఎంపీ



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం పరిధిలోని సుందిళ్ల బ్యారేజీని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ శుక్రవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా బ్యారేజీ ప్రాంగణాన్ని పరిశీలించి, నీటి నిల్వ, సాగునీటి ఉపయోగం, స్థానికులకు అందుతున్న ప్రయోజనాలు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు.అనంతరం ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ:"సుందిళ్ల బ్యారేజీ స్థానిక రైతులకు జీవనాధారం. బ్యారేజీ మరింత మెరుగ్గా ఉపయోగపడేందుకు అవసరమైన అభివృద్ధి పనులకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల ఆకస్మికంగా తనిఖీ

**- జిల్లా కలెక్టర్**

**- పాఠశాలలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**అగ్నిధార న్యూస్ మంథని :** పాఠశాలలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం మంథని మండలంలోని పలు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మంథని లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాలికలు, జే.బి.ఎస్ (జూనియర్ బాయ్స్ స్కూల్)లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ....**

ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి బోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలకు వచ్చే పిల్లలందరికీ పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని అన్నారు. పిల్లల హాజరు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు.మంథనిలో ఉన్న బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జే.బి.ఎస్ (జూనియర్ బాయ్స్ స్కూల్) లో కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, టాయిలెట్స్ వంటి పనులు నెలన్నర రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏఈ పీఆర్ అనుదీప్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్లం సిగ్గుచేటు కాదు.. విద్యార్థుల అభివృద్ధికి ఊతం

**ఇంటర్నెట్ డెస్క్:** విదేశీ భాషలకు సంబంధించి కేంద్రమంత్రి అమిత్ షా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లిషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆంగ్ల భాష నేర్చుకోవడం సిగ్గుచేటు కాదని.. విద్యార్థుల సాధికారతకు అది చిహ్నమన్నారు. ప్రపంచంతో పోటీ పడే ప్రతి విద్యార్థికి ఆంగ్ల భాష అవసరం ఎంతో ఉందని.. మాతృ భాషతో పాటు ఆంగ్లం తప్పకుండా నేర్పాలని సూచించారు. ఆ భాష విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని, ఉపాధిని కల్పిస్తుందని తెలిపారు. భాజపా, ఆర్ఎస్ఎస్‌లకు పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని.. సమానత్వాన్ని సాధించడం ఇష్టం లేదని రాహుల్ గాంధీ విమర్శించారు. అందుకే వారిని విద్యకు దూరం చేయాలనుకుంటున్నారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరికి మాతృభాష ఎంత ముఖ్యమో.. ఆంగ్ల భాష కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. భారతదేశంలోని ప్రతి భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని.. వాటిని మనం గౌరవించాలన్నారు. అదే సమయంలో ప్రపంచంతో పోటీ పడడానికి వీలుగా ఆంగ్ల విద్యను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

# బిజినెస్

# భారీగా తగ్గనున్న బంగారం ధర!

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలకు బంగారం ధరలు స్పందించడం లేదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాబోయే నెలల్లో 10 శాతం, వచ్చే ఏడాది 30 శాతం వరకు ధరల్లో మార్పు రావొచ్చని అంటున్నారు. భౌగోళిక రాజకీయాలు, కేంద్ర బ్యాంకు కొనుగోళ్లు, జుఖీ డిమాండ్‌లు దీనికి కారణం. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర దాడులు జరుగుతూ ఉద్రిక్తతలు నెలకొన్నా.. ఆ ప్రభావం బంగారంపై ఏ మాత్రం కనిపించడం లేదు. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బంగారం ధర గరిష్ట స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. రాబోయే ఒకటి రెండు నెలల్లో బంగారం ధరల్లో దాదాపు 10 శాతం, వచ్చే ఏడాదిలో దాదాపు 30 శాతం మార్పు చూడవచ్చు. బులియన్ మార్కెట్లు ఇప్పటికే భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకు కొనుగోళ్లు, జుఖీ డిమాండ్, డీ-డాలరైజేషన్‌ను ఫ్యాక్టర్ చేశాయని నిపుణులు అంటున్నారు. సిటీబ్యాంక్ వచ్చే ఏడాదికి బంగారం ధర అంచనాలను తగ్గించింది. దాని నివేదిక ప్రకారం.. సిటీబ్యాంక్ రాబోయే మూడు నెలలకు బంగారం రేటు అంచనాను ఔన్సుకు 3,500 నుండి 3,300 డాలర్లకు తగ్గించింది. తదుపరి 6-12 నెలలకు గతంలో ఔన్సుకు 3,000 డాలర్ల నుండి 2,800 డాలర్లకు తగ్గించింది. "గత 10-20 సంవత్సరాలలో మధ్యప్రాచ్యంలో, నల్ల సముద్రంలో ఒకేసారి యుద్ధాలు జరుగుతున్న పరిస్థితిని మనం చూడలేదు. ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధం జరుగుతున్న ఏడు రోజుల్లో మొదటి రోజు బంగారం ధర పెరిగింది. కానీ ఆ తర్వాత ఉద్రిక్తతలు పెరిగినప్పటికీ బంగారం ధరలపై ప్రభావం పడటం లేదు." అని కేడియా అడ్వైజరీకి చెందిన అజయ్ కేడియా అన్నారు. అయితే గతంలో ఇలాంటి పెరుగుదల సమయంలో బంగారం ధరలు కాస్త వెనక్కి తగ్గి తిరిగి కోలుకోవడం గమనించామని ఆయన అన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ఔన్స్ కు 3,371.15 డాలర్ల వద్ద ఉంది. అయితే గత ఐదు సంవత్సరాలలో మనం విన్న కథ ఏదైనా.. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకు కొనుగోళ్లు, జుఖీ డిమాండ్, డీడాలరైజేషన్, బులియన్ మార్కెట్ ఇప్పటికే దీనికి కారణమైంది అని ఆయన అన్నారు. రాబోయే ఒకటి-రెండు నెలల్లో బంగారం ధరల్లో 8-10 శాతం తేడాను చూడవచ్చు. వచ్చే ఏడాదిలో బంగారం ధర 2,700-2,800 డాలర్లకు తగ్గవచ్చు. ప్రపంచ ఉద్రిక్తతలు గణనీయంగా తగ్గితే అది 2,400 డాలర్లకు కూడా తగ్గవచ్చు అని కేడియా పేర్కొన్నారు. ఈ సంవత్సరంలో బంగారం ధరలు దాదాపు 30 శాతం పెరిగి ఔన్సుకు 3,355 డాలర్లకు చేరుకున్నాయి. జనవరి 1, 2025 నాటికి ఇది దాదాపు 2,600 డాలర్ల వద్ద ఉంది. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ, ఆర్థిక అనిశ్చితుల మధ్య సురక్షిత స్వర్గధామ ఆస్తులకు పెట్టుబడిదారుల డిమాండ్ పెరగడం వల్ల రేట్లు పెరిగాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల నిర్ణయాల నేపథ్యంలో పెట్టుబడిదారుల సెంటిమెంట్ రక్షణాత్మకంగా మారింది. ఇది చైనాతో వాణిజ్య యుద్ధ ఆందోళనలను తిరిగి రేకెత్తించింది. రష్యా-ఉక్రెయిన్ వివాదంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు సురక్షిత స్వర్గధామ డిమాండ్‌ను మరింత బలోపేతం చేశాయి.




## మైక్రోసాఫ్ట్‌లో మళ్లీ ఉద్వాసనలు!




ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మరోమారు ఉద్యోగులపై వేటు వేయడానికి సిద్దం అవుతోంది. ఇప్పటికే వేలాది మందికి ఉద్వాసన పలికిన మైక్రోసాఫ్ట్ తాజా పునర్నిర్మాణంలో భాగంగా మరోమారు వేలాది మందిని ఇంటికి పంపించే పనిలో ఉందని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. తాజా రౌండ్ ఉద్వాసనలు సేల్స్ విభాగంలో ఉండొచ్చని వెల్లడించింది. ఈ ఏడాది మే నెల మధ్యలో మూడు శాతం లేదా దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు కావడం గమనార్హం. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. ఇక ఈ ఏడాది జనవరిలో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని ఆ సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. ఈనెల ఆరంభంలో కూడా పలువురిపై సంస్థ వేటు వేసింది. సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తున్నామని మైక్రోసాఫ్ట్ పలుసార్లు పేర్కొంది.

## హైదరాబాద్‌లో ది కాస్‌కేడ్స్ నియోపోలిస్




జీహెచ్‌ఆర్ ఇన్‌ఫ్రా, లక్ష్మీ ఇన్‌ఫ్రా, అర్బన్‌బ్లాక్స్ రియల్టీ జాయింట్ వెంచర్ సంస్థ.. జీహెచ్‌ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా.. హైదరాబాద్, కోకాపేట్‌లో ది కాస్‌కేడ్స్ నియోపోలిస్ పేరుతో మెగా లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. నియోపోలిసలో 7.34 ఎకరాల విస్తీర్ణంలో 63 ఫ్లోర్లతో కూడిన ఐదు టవర్లు, మొత్తం 1,189.. 3 బీహెచ్‌కే, 4 బీహెచ్‌కే అపార్ట్‌మెంట్లతో ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు సంస్థ డెసిగ్నేటెడ్ భాగస్వామి కర్తీశ్ రెడ్డి వెల్లడించారు. రూ.3,169 కోట్లతో అభివృద్ధి చేస్తున్న ఈ ప్రాజెక్ట్ 2030 నాటికి పూర్తిగా అందుబాటులోకి రానుందన్నారు. 2,560 చదరపు అడుగుల నుంచి 4,825 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఫ్లాట్స్ అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కాగా ఈ ప్రాజెక్ట్‌కు ఎస్‌బీఐ రూ.900 కోట్ల నిధులను సమకూర్చిందని సంస్థ డెసిగ్నేటెడ్ భాగస్వాములు లక్ష్మీ నారాయణ, శరత్ వెల్లడించారు. ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ తయారీదారు ఓబెన్ ఎలక్ట్రిక్ సిరీస-ఏ ఫండింగ్‌లో భాగంగా మొత్తం రూ.100 కోట్లు సమీకరించింది. ఇందులో భాగంగా జనవరి నెలలో రూ.50 కోట్లు సమీకరించగా మే నెలలో మరో రూ.50 కోట్ల నిధులను సేకరించింది. హీలియోస్ హోల్డింగ్స్, శారద ఫ్యామిలీ ఆఫీస్, కే ఫ్యామిలీ నుంచి ఈ మొత్తాలను సమీకరించింది. తాజా నిధులతో కంపెనీ ఇప్పటి వరకు సమీకరించిన నిధులు రూ.200 కోట్లకు చేరాయి. టెక్స్‌టైల్ రంగంలో నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు గాను జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎన్ఎసడీసీ)తో వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకుంది. రూ.425 కోట్లతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సంయుక్తంగా సర్టిఫికెట్ జారీ చేయనున్నాయి. వెల్‌స్పన్ తన

# మార్కెట్లో మూడో రోజూ నష్టాలే



భారత స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజు నష్టపోయాయి. గురువారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 82.79 పాయింట్లు కోల్పోయి 81,361.87 వద్దకు జారుకోగా.. నిఫ్టీ 18.80 పాయింట్ల నష్టంతో 24,793.25 వద్ద ముగిసింది. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రతరమవుతుండటం, తత్ఫలితంగా ముడిచమురు ధరలు ఎగబాకుతున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అమ్మకాలను కొనసాగించడం ఇందుకు కారణమైంది. ప్రధాన కంపెనీలతో పోలిస్తే చిన్న, మధ్య స్థాయి షేర్లలో అమ్మకాల ఒత్తిడి అధికమైంది. దాంతో బీఎసఈ స్మాల్‌క్యాప్ సూచీ 1.77 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.64 శాతం క్షీణించాయి. హైదరాబాద్‌కు చెందిన కాంట్రాక్ట్ డ్రగ్ రీసెర్చ్, మాన్యుఫాక్చరింగ్ కంపెనీ సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్‌లో అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ టీపీజీ ఏషియా వాటా తగ్గించుకోనుంది. సాయి లైఫ్‌లో 6 శాతం వాటాకు సమానమైన 1.25 కోట్ల షేర్లను టీపీజీ ఏషియా బ్లాక్ డీల్స్ ద్వారా ఓపెన్ మార్కెట్లో విక్రయానికి పెట్టినట్లు తెలిసింది. షేరు కనీస ధరను రూ.710గా నిర్ణయించినట్లుగా సమాచారం. కంపెనీ ప్రస్తుత మార్కెట్ ధర కంటే 2.5 శాతం తక్కువ ఇది. తద్వారా టీపీజీ ఏషియాకు రూ.885 కోట్ల వరకు సమాకూరనుంది. సాయి లైఫ్ సైన్సెసలో టీపీజీ ఏషియా ప్రస్తుతం 24.73 శాతం వాటా కలిగి ఉంది. బీఎసఈలో సాయి లైఫ్ షేరు గురువారం 1.26 శాతం క్షీణించి రూ.729.20 వద్ద ముగిసింది. ప్రైమరీ మార్కెట్లో వచ్చేవారం పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)ల సందడి పెరగనుంది. మూడు కంపెనీలు ఐపీఓల ద్వారా రూ.15,000 కోట్ల వరకు నిధులు సమీకరించేందుకు సిద్ధమయ్యాయి. అందులో సింహభాగం హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెసదే. ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫసీ బ్యాంక్ అనుబంధ విభాగమైన హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఐపీఓ ఈ నెల 25న (బుధవారం) ప్రారంభమై 27న (శుక్రవారం) ముగియనుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా కంపెనీ రూ.12,500 కోట్లు సమీకరించనుంది. కాగా వచ్చే వారం పబ్లిక్ ఇష్యూల జాబితాలో ముంబైకి చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ కల్పతరు లిమిటెడ్ సహా ఎల్లెన్‌బ్యారీ ఇండస్ట్రియల్ గ్యాసెస్ కూడా ఉన్నాయి. కల్పతరు ఐపీఓ ఈ నెల 24న (మంగళవారం) ప్రారంభమై 26న (గురువారం) ముగియనుంది. ఐపీఓ ద్వారా రూ.1,590 కోట్లు సమీకరించనున్న ఈ కంపెనీ ఒక్కో షేరు ధరను రూ.387-414గా నిర్ణయించింది. ఎల్లెన్‌బ్యారీ గ్యాసెస్ ఐపీఓ

# నైట్‌రైడర్స్ హెడ్ కోచ్‌గా సీఎస్‌కే దిగ్గజం



త్వరలో ప్రారంభం కానున్న కరీబియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ కోసం ట్రిన్‌బాగో నైట్‌రైడర్స్ ఐపీఎల్ ఫైవ్ టైమ్ ఛాంపియన్ సీఎస్‌కేకు చెందిన దిగ్గజ ఆటగాడు డ్వేన్ బ్రావోను హెడ్ కోచ్‌గా నియమించుకుంది. ఈ మేరకు నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ ఇవాళ (జూన్ 20) అధికారిక ప్రకటన విడుదల చేసింది. గత సీజన్ వరకు నైట్‌రైడర్స్‌కు హెడ్ కోచ్‌గా ఫిల్ సిమన్స్ ఉండేవాడు. సిమన్స్ బంగ్లాదేశ్ జట్టుకు హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తుండటంతో ఈ పదవి నుంచి తప్పుకున్నాడు. నైట్‌రైడర్స్ హెడ్ కోచ్‌గా ఎంపిక కావడంపై బ్రావో హర్షం వ్యక్తం చేశాడు. నా హృదయానికి చాలా దగ్గరగా ఉన్న ఈ ఫ్రాంచైజీకి హెడ్ కోచ్‌గా పని చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నానని అన్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా సిమన్స్ ఈ ఫ్రాంచైజీని అద్భుతంగా ముందుండి నడిపించినందుకు కృతజ్ఞతలు తెలిపాడు. నైట్‌రైడర్స్ హెడ్ కోచ్‌గా కొత్త సవాళ్లు స్వీకరించేందుకు సిద్ధమని అన్నాడు.

**బ్రావో కోచింగ్ కెరీర్‌పై ఓ లుక్కేద్దాం..**

2022లో ఐపీఎల్ నుంచి రిటైరైన బ్రావో.. కోచ్‌గా తన ప్రయాణాన్ని సీఎస్‌కేతోనే మొదలుపెట్టాడు. 2023 సీజన్‌లో అతను సీఎస్‌కే బౌలింగ్ కన్సల్టెంట్‌గా పని చేశాడు. ఆతర్వాత 2024 సీజన్‌లో ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో అబుదాబి నైట్‌రైడర్స్‌కు హెడ్ కోచ్‌గా వ్యవహరించాడు. 2025 ఐపీఎల్ సీజన్‌కు ముందు కేకేఆర్ మెంటార్‌గా కొత్త బాధ్యతలు చేపట్టాడు. ఈ మధ్యలో బ్రావో ఆఫ్ఘనిస్తాన్ జాతీయ జట్టుకు బౌలింగ్ కన్సల్టెంట్‌గా పని చేశాడు. అతని ఆధ్వర్యంలో ఆ జట్టు 2024 టీ20 వరల్డ్‌కప్‌లో సెమీస్ వరకు చేరి చరిత్ర సృష్టించింది. ఆఫ్ఘనిస్తాన్ సాధించిన ఈ ఘనతలో బ్రావో పాత్ర చాలా కీలకంగా ఉండింది. పొట్టి క్రికెట్‌లో దిగ్గజ ఆల్‌రౌండర్ అయిన బ్రావోకు స్వదేశంలో జరిగే కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లోనూ ఘనమైన ట్రాక్ రికార్డు ఉంది. ఈ లీగ్‌లో బ్రావో 107 మ్యాచ్‌ల్లో 129 వికెట్లు తీసి నేటికీ లీడింగ్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు.

# భారత్ నుంచి ఒక్క ప్లేయరే.. ఆ జట్టుతోనే జెమీమా!





భారత మహిళల క్రికెట్ జట్టు సభ్యురాలు జెమీమా రోడ్రిగ్స్‌ను మహిళల బిగ్ బాష్ లీగ్ ఫ్రాంచైజీ బ్రిస్బేన్ హీట్ తిరిగి తీసుకుంది. ఈ ఏడాది జరగనున్న డబ్ల్యూబీబీఎల్ 10వ సీజన్ కోసం భారత్ నుంచి 15 మంది ప్లేయర్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు ఒక్క జెమీమా మాత్రమే తిరిగి బీబీఎల్‌లో ఆడటం ఖరారైంది. కాగా గురువారం జరిగిన ప్లేయర్ల డ్రాఫ్టింగ్‌లో లీగ్‌లోని మొత్తం 8 ఫ్రాంఛైజీలు 23 మంది అంతర్జాతీయ ప్లేయర్లను ఎంపిక చేసుకున్నాయి. జెమీమా రోడ్రిగ్స్‌తో పాటు చినెల్లి హెన్రీ (వెస్టిండీస్), డి క్లెర్క్ (దక్షిణాఫ్రికా)ను బ్రిస్బేన్ ఫ్రాంచైజీ ఎంపిక చేసుకుంది. 'అభిమానులను ఆకట్టుకోగల సత్తా జెమీమాకు ఉంది' అని బ్రిస్బేన్ హీట్ యాజమాన్యం వ్యాఖ్యానించింది. జెమీమాకిది నాలుగో బిగ్‌బాష్ లీగ్ సీజన్ కానుంది. 2021%-%2022 సీజన్‌లో మెల్‌బోర్న్ రెనెగెడ్స్ తరఫున... 2022%-%2023 సీజన్‌లో మెల్‌బోర్న్ స్టార్స్ తరఫున... 2024%-%2025 సీజన్‌లో బ్రిస్బేన్ హీట్ తరఫున జెమీమా ఆడింది. ఓవరాల్‌గా బిగ్‌బాష్ లీగ్‌లో జెమీమా 30 మ్యాచ్‌లు ఆడి 644 పరుగులు చేసింది. ఇందులో మూడు అర్ధ సెంచరీలున్నాయి. మరోవైపు.. శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టు, షబ్నమ్ ఇస్మాయిల్ (దక్షిణాఫ్రికా), హీథర్ నైట్ (ఇంగ్లండ్)ను సిడ్నీ థండర్ జట్టు తీసుకుంది. సోఫియా డంక్లీ, మ్యాడీ విలియర్స్ (ఇంగ్లండ్), అమేలియా కెర్ (న్యూజిలాండ్)ను సిడ్నీ సిక్సర్స్ జట్టు తీసుకుంది. సోఫీ ఎకిల్‌స్టోన్, టామీ బ్యూమాంట్ (ఇంగ్లండ్) , లౌరా వాల్వర్ట్ (దక్షిణాఫ్రికా)ను అడిలైడ్ స్ట్రయికర్స్ ఎంపిక చేసుకోగా... అమీ జోన్స్, డానీ గిబ్సన్ (ఇంగ్లండ్), మరిజాన్ కాప్ (దక్షిణాఫ్రికా)ను మెల్‌బోర్న్ స్టార్స్ జట్టు ఎంపిక చేసుకుంది. సోఫీ డివైన్ (న్యూజిలాండ్), స్కోల్‌ఫీల్డ్ (ఇంగ్లండ్), ఛ్లో ట్రియాన్ (దక్షిణాఫ్రికా) పెర్ స్కోచెర్స్ జట్టుకు ఎంపికయ్యారు. ఇక డానియల్ వ్యాట్, లినెస్సీ స్మిత్ హొబర్ట్ హరికేన్స్‌కు ప్రాతినిధ్యం వహించనుండగా... మెల్‌బోర్న్ రెనెగెడ్స్ తరఫున డియాంద్రా డాటిన్, అలీస్ కాప్సీ బరిలోకి దిగనున్నారు.

# స్పోర్ట్స్

## విమాన ప్రమాద మృతులకు నివాళి.. నల్లరిబ్బన్లతో భారత్, ఇంగ్లండ్ ఆటగాళ్లు!



ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా తొలి పరీక్షను ఎదుర్కొంటోంది. లీడ్స్‌లోని హెడింగ్లేలో టాస్ గెలిచిన ఆతిథ్య జట్టు సారథి టీమిండియాను బ్యాటింగకు ఆహ్వానించాడు. ప్రత్యర్థి పేసర్లను అలవోకగా ఆడేస్తూ ఓపెనర్లు యశస్వి జైస్వాల్0, కేఎల్ రాహుల్ శుభారంభం ఇచ్చారు. ఇంట్రాస్క్వాడ్ మ్యాచ్‌లో అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు సంతాపం తెలిపిన భారత క్రికెటర్లు.. తొలి టెస్టు ఆరంభానికి ముందు కూడా నివాళులు అర్పించారు. %టాస్ అనంతరం మైదానంలోకి దిగడానికి.. ఇంగ్లండ్ ఆటగాళ్లు అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు నివాళులు అర్పించారు. హెడింగ్లే మైదానంలోకి దిగడానికి ముందు 2 నిమిషాలు మౌనం పాటించారు. అంతేకాదు నల్లబ్యాడ్జీలు ధరించి ఆటకు సిద్ధమయ్యారు. జూన్ 12న జరిగిన ఎయిరిండియా బోయింగ్ 171 డ్రీమ్‌లైనర్ విమానం ఘోర విమాన ప్రమాదంలో అందులోని మంది ప్రాణాలు కోల్పోయారు. బీజే ఆస్పత్రి కళాశాలపై విమానం కూలడంతో వైద్య విద్యార్థులు దుర్మరణం చెందారు. యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన ఈ ఘటనపై పలు దేశాధినేతలు విచారం వ్యక్తం చేశారు. భారత క్రికెటర్లు కూడా సంతాపం తెలిపారు. ఈ సంఘటనతో బాధలో ఉన్నందున డబ్ల్యూటీసీ ఫైనల్ సమయంలో జరగాల్సిన అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీ ఆవిష్కరణ వాయిదా పడింది. అయితే.. తొలి టెస్టుకు ముందు సచిన్ అండర్సన్‌లు తమ పేరుతో నిర్వహిస్తున్న ట్రోఫీని ఆవిష్కరించి మురిసిపోయారు. ఈ సిరీస్‌లో గెలుపొందిన జట్టు కెప్టెన్‌కు 'పటౌడీ మెడల్'ను ఇస్తామని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు వెల్లడించిన విషయం తెలిసిందే.



## ‘కరుప్పు’ అంటూ వస్తున్న సూర్య.. టైటిల్ ఫస్ట్ లుక్ రిలీజ్

తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటులలో కథానాయకుడు సూర్య ఒకరు. ఆయన నటించిన ప్రతి సినిమా ఇక్కడ కూడా విడుదలవుతుంది. అంతేకాదు, వైవిధ్యానికి పెద్ద పీట వేస్తూ ఆసక్తికర చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తారు. ఇప్పటికే తెలుగు దర్శకుడు వెంకి అట్లూరితో సినిమా చేస్తున్న సూర్య తమిళ కమెడియన్ ఆర్జే బాలాజీ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. సూర్య 45గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా ఫస్ట్‌లుక్‌తో పాటు టైటిల్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమాకు కరుప్పు (నలుపు) అనే టైటిల్ పెట్టినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ మూవీకి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నాడు.



## ‘పెద్ది’లో రామ్ బుజ్జిగా దివ్యేందు..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ‘పెద్ది’. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ‘మీర్జాపూర్’ వెబ్‌సిరీస్ ఫేమ్, బాలీవుడ్ స్టార్ యాక్టర్ దివ్యేందు శర్మ కీలక పాత్ర చేస్తున్నారు. గురువారం మేకర్స్ ఆయనకి బర్త్ డే విషెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో రామ్ బుజ్జి అనే ఆసక్తికరమైన క్యారెక్టర్‌లో ఆయన కనిపించబోతున్నారు. క్రికెట్ బంతిని ఎగరేస్తూ ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన దివ్యేందు పోస్టర్ అదిరిపోయింది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన మాసీవ్ సెట్లో హై-ఆక్టేన్, హై బడ్జెట్‌తో ఓ భారీ ట్రెన్ యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేస్తున్నారు. ఈ మైండ్- బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో మేజర్ హైలైట్‌గా వుండబోతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.





## ఓటీటీకి పూరి జగన్నాథ్ తమ్ముడి సినిమా..

దర్శకుడు పూరి జగన్నాథ్ సోదరుడు శ్రీరామ్ శంకర్ హీరోగా నటించిన చిత్రం ఒక పథకం ప్రకారం. ఈ ఏడాదిలో ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమాకు మలయాళ డైరెక్టర్ వినోద్ కుమార్ విజయన్ దర్శకత్వం వహించారు. క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో వచ్చిన ఈ సినిమాలో శృతి సోది, ఆషిమా నర్వాల్, సముద్రఖని కీలక పాత్రలు పోషించారు. తాజాగా ఈ సినిమా ఓటీటీకి వచ్చేసింది. రిలీజైన ఐదు నెలల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ రోజు నుంచే సన్ నెక్స్ట్‌లో అందుబాటులోకి వచ్చింది. ఈ సినిమా క్లైమాక్స్ యాక్షన్ సీన్ కోసం 25 డాగ్స్‌తో ఫైట్ సీన్ తెరకెక్కించారు. కాగా.. హీరో సాయిరాం శంకర్ 143, బంపర్ ఆఫర్ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు. చాలా గ్యాప్ ఇచ్చిన ఈ ఏడాది ఒక పథకం ప్రకారం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ కథ మొత్తం 2014 విశాఖపట్నంలో జరుగుతూ ఉంటుంది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిద్ధార్థ నీలకంఠ (సాయిరాం శంకర్) భార్య సీత (ఆషిమా నర్వాల్) షాపింగ్ కి వెళ్లగా అక్కడ భార్య మిస్ అవుతుంది. ఆమె ఏమైందో తెలియక ఇబ్బంది పడుతున్న సిద్ధార్థ డ్రగ్స్‌కు బానిస అవుతాడు. అయితే సిద్ధార్థతో కలిసి డ్రగ్స్ తీసుకునే దివ్య(భాను శ్రీ) అనూహ్యంగా దారుణమైన స్థితిలో హత్యకు గురవుతుంది. ఈ కేసు విచారణలో ఏసిపి రఘురాం(సముద్రఖని), సిద్ధార్థ ఈ మర్డర్ చేశాడని భావించి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెడితే డ్రగ్స్ కేసు కారణంగా సస్పెండ్ కావడంతో ఆ స్థానంలో ప్రాసిక్యూటర్‌గా రావాలని ప్రయత్నించే చినబాబు (కళాభవన్ మణి) కూడా సిద్ధార్థని ఇరికించే ప్రయత్నం చేస్తాడు. అయితే తాను స్వతహాగా లాయర్ కావడంతో తాను హత్య చేయలేదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తాడు సిద్ధార్థ్. తర్వాత ఇదే క్రమంలో అనేక హత్యలు జరుగుతున్నాయని తెలుసుకుని అసలు ఈ హత్యలకు కారణం ఎవరు అని తెలుసుకునే ప్రయత్నం చేస్తాడు.



## బికినీలో రమ్య పసుపులేటి అందాల జాతర..



### సిటీలో ‘అనంత పద్మనాభ స్వామి’ సెట్..

## పాట కోసమే పది కోట్లు!

‘పెదకాపు’ చిత్రం ఫేమ్ విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘నాగబంధం’. ‘ది సీక్రెట్ ట్రెజర్’ అన్నది ట్యాగ్‌లైన్. నిర్మాత అభిషేక్ నామా ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. నభా నటేశ్, ఐశ్వర్యా మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పణలో ఎన్ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్‌పై కిశోర్ అన్నపురెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ సినిమా కోసం ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కేరళ అనంత పద్మనాభ స్వామి టెంపుల్ సెట్‌లో పాట చిత్రీకరణ జరుగుతోంది. “ఈ పాటలో విరాట్ కర్ణతో పాటు 5000 మంది నృత్య కళాకారులు పాల్గొంటున్నారు. బాలీవుడ్ కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య పర్యవేక్షణలో ఈ పాటను చిత్రీకరిస్తున్నాం. ఈ ఒక్క ఎపిసోడ్‌కే రూ. 10 కోట్లు బడ్జెట్ కేటాయించాం. ఈ అద్భుతమైన సీక్వెన్స్ ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఉంటుంది” అని చిత్రయూనిట్ పేర్కొంది. జగపతిబాబు, జయప్రకాశ్, మురళీ శర్మ, బీఎస్ అవినాష్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్ ఎస్, సంగీతం: అభే.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com